

ఉదయం ...

304430

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

విజయవాడ
సోమవారం
20-5-1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 48
పుటలు : 4
వెల : 18 పైసలు

అణుశక్తి పరీక్ష: దేశంలో సర్వత్రా హర్షం

"మా నాన్న ఈ నెల పంపే మనియార్డరు గతి ఏమిటి దేవుడోయ్!"

న్యూఢిల్లీ, మే 19: భారతదేశంలో నిన్న భూగర్భంలో అణుశక్తి సాధనాన్ని విజయవంతంగా పరీక్షించడంవల్ల దేశంలో సర్వత్రా హర్షం వ్యక్తమయింది.

ఆర్. ఎస్ కృష్ణన్ హర్షం

త్రివేంద్రం, మే 19 : భారత్ జరిపిన అణ్వస్త్ర ప్రయోగం భారతీయ శాస్త్రజ్ఞులు సాధించిన విజయమని కేరళ విద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ ఆర్. ఎస్. కృష్ణన్ వ్యాఖ్యానించారు.

జయ ప్రకాశ్ వ్యాఖ్య

వెల్లూరు, మే 19 : భారత్ జరిపిన అణ్వస్త్రపాటవ పరీక్షను గురించి పూర్తి వివరాలు, వాస్తవాలు తెలియలేదని, ఇది ప్రయోగింపబడినపుడుఇది అణుబాంబు కాదన్నది తాను అనుకున్నానని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయన్ అన్నారు.

పూర్తి వివరాలు లేకుండా ఈ ప్రయోగంపై తాను ఏమి వ్యాఖ్యానించలేనని ఆయన అన్నారు.

సి పి. ఐ. అభినందన

న్యూఢిల్లీ, మే 19 : భారత్ జరిపిన భూగర్భ అణ్వస్త్రపాటవ పరీక్ష విజయవంతం కావడంవల్ల భారత కమ్యూనిస్టు పార్టీ హర్షం తెలుపుతూ, జాతికి మానవోత్సాహాన్ని కలిగించిన శాస్త్రజ్ఞులను సాంకేతిక నిపుణులను అభినందించింది.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావు ఒకప్రకటనచేస్తూ, భారత్ సాంకేతికంగా సాధించిన ఉన్నత స్థాయిని ఈ పరీక్ష బుజువు పరచిందన్నారు. మన స్వంతవనరులతో, స్వంత సాంకేతిక నిపుణులతో ఈ ప్రయోగాన్ని సాధించడం మరింత ప్రశంసనీయం అని ఆయన అన్నారు.

జనసంఘం కార్యదర్శి హర్షం

న్యూఢిల్లీ, మే 19 : భారత అణ్వస్త్ర పాటవ పరీక్షలో సాధించిన విజయంపట్ల జనసంఘం కార్యదర్శి శ్రీ జె. పి. మాథుర్ హర్షం తెలిపారు.

భారత్ అణ్వస్త్రాన్ని తయారు చేయాలని 1962 డిసెంబర్‌లోనే జనసంఘం సూచించిందని ఆయన అన్నారు.

ఇటీవలి అంతర్జాతీయ పరిణామాలదృష్ట్యా భారత్ స్వంతంగా అణుశక్తిని తయారు చేసుకోవడం అనివార్యమయిందని, పాత అవసరాలకు, రక్షణ ప్రయోజనాలకు కూడా అణుశక్తి అభివృద్ధి అవసరమని ఆయన అన్నారు.

సోషలిస్టు పార్టీ వ్యాఖ్య

న్యూఢిల్లీ, మే 19 : విజయవంతంగా భూగర్భంలో అణ్వస్త్రపాటవ పరీక్ష జరిపినందుకు భారతీయ శాస్త్రజ్ఞులు ప్రశంసనీయులని, అయితే భారత ఆర్థిక స్థితిగతులు మందగిస్తున్న పరిస్థితులలో, అణ్వస్త్రాల తయారీకి సంబంధించిన సాంకేతిక పరిణామాలు పూర్తిగా గుర్తించబడినవా అన్న విషయం సందేహాస్పదమని సోషలిస్టు పార్టీ పేర్కొన్నది.

కేంద్రమంత్రి హర్షం

రేడియో, సమాచార శాఖ ఉపమంత్రి శ్రీ ధర్మవీర్‌సింగ్ నిన్న హైదరాబాద్‌లో ఒక ప్రకటన చేస్తూ భారత్ జరిపిన అణుశక్తి పరీక్ష అణుశాస్త్రాన్ని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించాలన పన విధానాన్ని మరింత ముందుకు తీసుకు పోయిందని అన్నారు.

ఈ పరీక్ష జరిపిన శాస్త్రజ్ఞులను ఆయన అభినందించారు.

బీహార్ ముఖ్యమంత్రి

అణుశక్తి పరీక్ష జయప్రదమైన వార్త సంతోషం కలిగించినదని, తాను ప్రధానమంత్రికి అభినందనలు తెలుపుతున్నానని బీహార్ ముఖ్యమంత్రి అబ్దుల్‌గఫూర్ అన్నారు.

అణుశక్తి పరీక్ష నిన్న ఉదయం జరిగిందని ఢిల్లీలో అధికార ప్రతినిధి చెప్పారు.

పాక్ ఆందోళన

ఇస్లామాబాద్, మే 19: భారత్ జరిపిన అణ్వస్త్రపాటవ పరీక్ష, ముఖ్యంగా పొరుగు దేశాలకు ఆందోళన కలదని పాకిస్తాన్ నిన్న రాత్రి పేర్కొన్నది.

అణ్వస్త్రాల వ్యాప్తి నిరోధ ఒప్పందానికి ఇది పెద్ద దెబ్బ అని పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

ఈ అణ్వస్త్ర పాటవ పరీక్ష శాంతియుత ప్రయోజనాల కేనన్న భారత్ ప్రకటన పాకిస్తాన్ ఆందోళనను ఉపశమింపజేయబోదని ఆయన తెలిపారు.

ప్రధానమంత్రి జుల్‌ఫికర్ ఆలీ భుట్టో రావల్పిండిలో లన ప్రభుత్వ సీనియర్ అధికారులతో చర్చలు జరిపిన తర్వాత ఈ ప్రకటన వెలువడింది.

భుట్టో ఈ ఉణ్వస్త్ర పాటవ పరీక్ష పై స్వయంగా ప్రకటన చేయనున్నట్లు కూడా తెలిసింది.

ఉద్యోగిని హత మార్చడానికి ప్రయత్నం

గౌహతి, మే 19: కటిహార్‌స్టేషన్‌వద్ద విధేయుడయిన ఉద్యోగిని చంపడానికి ప్రయత్నించాడన్న ఆరోపణ పై ఉత్తర సరిహద్దు రైల్వే లో సమ్మె చేస్తున్న ఒక ఉద్యోగిని ఉద్యోగంనుంచి బర్తరఫ్ చేసినట్లు రైల్వే ప్రతినిధి తెలియజేశారు.

రు. 75 వేల గోధుమలు, బియ్యం బుగ్గిపాలు

ఆదిలాబాద్, మే 19: సారంగాపూర్‌లోని ప్రభుత్వ గిడ్డంగుల సంస్థ గిడ్డంగిలో నిన్న పెద్ద అగ్నిప్రమాదం సంభవించి 75 వేల రూపాయల విలువయిన గోధుమలు, బియ్యం మసి అయినాయి. అగ్నిమాపక దళాలు ఎనిమిది గంటల పాటు కృషి చేసి మంటలను ఆదుపులోకి తెచ్చాయి. గిడ్డంగిలో 43 లక్షల రూపాయల విలువయిన ఆహార ధాన్యాలు వున్నాయి.

కల్తీ కలిసిన సారా త్రాగి గుంటూరు జిల్లా గ్రామాలలో 17 మంది దుర్మరణం

స్వకీయ విలేఖరి

గుంటూరు, మే 19: పెదపడ్లపూడి, తిరువూరు, తాడేపల్లి, మంగళగిరి గ్రామాలలో కల్తీసారా త్రాగి 17 మంది మరణించారు. మంగళగిరి దిగువుంది బజార కాలనీలో పారాయిలో కల్తీ వున్నట్లు తెలుస్తోంది. గుంటూరు, మంగళగిరి ఆసుపత్రులలో కొంతమంది చికిత్స పొందుతున్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీ కె. చంద్రయ్య, ఐ. ఎ. ఎస్. శ్రీ ఎం. ఎ. ఎస్. భాష్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఆర్. ప్రభాకరరావు ఆయా గ్రామాలకు వెళ్లి స్వయంగా విషయం తెలుసుకుంటున్నారు.

తొలి వార్తలు

విజయవాడ, మే 19 : గుంటూరుజిల్లా తాడేపల్లి దాని పరిసర గ్రామాలలో సారా త్రాగి కనీసం 11 మంది దుర్మరణం పాలయినట్లు నే దీక్కడకు వర్తమానం అందింది.

సారాత్రాగినవారిలో కొందరు గత రాత్రి కొందరు ఈ ఉదయం మరణించినట్లు తెలియ వచ్చింది.

తాడేపల్లిలో ముగ్గురు మృతిచెందినట్లు, పెదపడ్లపూడితో అయిదుగురు, కృష్ణా సిమెంట్‌వర్క్సువద్ద యిద్దరు పెనుమాకవద్ద ఒకరు మరణించినట్లు తెలిసింది.

ప్రమాదస్థితిలో వున్న పెక్కు మందిని గుంటూరు జనరల్ ఆసుపత్రిలో చేర్చారు. వీరిలో చాలామంది పరిస్థితి విషమంగా వున్నట్లు తెలియవచ్చింది.

గుంటూరుజిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆర్. ప్రభాకరరావు పర్యవేక్షణలో గ్రామీణ డి. ఎస్. పి. శ్రీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యాన సర్కిల్ ఇన స్పెక్టర్ శ్రీ శంకరరావు ఈ కేసుల గురించి దర్యాప్తు చేస్తున్నారు. సారా త్రాగి ఇంతమంది మరణం పాలవడానికి కారణాలు ఇంకా వెల్లడి కాలేదు.

—:o:—

గన్నవరం బస్సుస్టాండు మార్పు

గన్నవరం, మే 19 : గన్నవరంలో మొన్న సాయంత్రం భారీవర్షం కురిసింది. తాలూకా కార్యాలయం ముందునుండి గాంధి నిగ్రహాందగ్గరకు బస్సుస్టాండును మార్చారు. కొత్త బస్సుస్టాండు ఏర్పాటుచేసేవరకు బస్సుస్టాండు అక్కడనే ఉంటుందని తెలుస్తున్నది. స్వ.వి.

కృత్రిమ పర్వతం

న్యూఢిల్లీ, మే 19: నిన్న భారత పశ్చిమ ప్రాంతంలో భూగర్భంలో జరిపిన అణుశక్తి పాటవ పరీక్ష, ప్రేలుడు జరిగిన పరిసరాలలో నైసర్గిక స్వరూపాన్ని మార్చివేసింది.

ఈ ప్రేలుడు వల్ల ఆ ప్రాంతంలో ఒక సుందరమైన కృత్రిమ పర్వతం వెలసింది. భాభా అణుశక్తి పరిశోధనాకేంద్రం డైరెక్టర్ డాక్టర్ రాజారామన్న తాను చూసిన ఈ దృశ్యాన్ని గురించి నిన్న రేడియో ఇంటర్వ్యూలో తెలిపారు.

డాక్టర్ రామన్న ఇలా తెలిపారు: ప్రేలుడు సంభవించినపుడు మట్టి రాళ్లు ఇనుక ఉవ్వెత్తుగా లేవడం నాలుగు కిలో మీటర్ల దూరంనుంచి మేము చూశాము. అక్కడ రేడియో ధార్మిక శక్తి అంతగా లేదని తెలుసుకొని మేము 100 మీటర్లు చేరువగా వెళ్లాము. అక్కడ కంటికింపైన అందమైన ఒక కొండ కనిపించింది. దీని వ్యాసార్థం సుమారు 200 మీటర్లు. ఎత్తు ఇంకా ఖచ్చితంగా తెలియలేదు.

—:o:—

బెంగుళూరు, మే 19: కర్నాటక శాసన సభ 53 రోజుల బడ్జెట్ సమావేశాలు రమారమి నిరధికంగా వాయిదా పడ్డాయి.

వలసరాజ్యాల విముక్తి పోరాటానికి మద్దతు: రాష్ట్రపతి ప్రకటన

న్యూఢిల్లీ, మే 19: ఇంకా వలస పాలనలో గాని, శ్వేతజాతి వైనారిటీ నియంత్రణ కింద కాని మగ్గుతున్న ఆఫ్రికాలోని భూభాగాల స్వాతంత్ర్యం కోసం జరిగే పోరాటాన్ని భారతు దృఢంగా సమర్థిస్తుందని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న వాగ్దానం చేశారు.

ఆఫ్రికాలోని స్వతంత్ర దేశాలతో విస్తృత రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక సహకార సంబంధాలను నెలకొల్పుకోవాలని భారత్ వాంఛిస్తున్నట్టు రాష్ట్రపతి తెలిపారు.

సెనెగల్ అధ్యక్షుని గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో శ్రీ గిరి ప్రసంగిస్తూ ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ప్రపంచంలో ఆఫ్రో—ఆసియన్ సంఘీభావం చాలా ముఖ్యమని అన్నారు. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలోని వర్ధమాన దేశాలతో అంగబలం, వనరులు విస్తారంగా ఉన్నాయి. ప్రజా సంక్షేమానికి ఈ వనరులు వినియోగించుకోవేందుకు వీలుగా సహకార కృషి అవసరమని ఆయన అన్నారు.

సెనెగల్ అధ్యక్షుడు లియోపోల్డ్ సెడర్ సెంఘార్ మాట్లాడుతూ తన భారత పర్యటన ఉభయ దేశాల మధ్య సాంస్కృతిక సాంకేతిక సహకారం, వాణిజ్య ఒప్పందాలకు దారితీయగలదన్న ఆశాభావం వ్యక్తపరిచారు.

—:o:—

ఎడ్లబండితో లారీ ఢీ: ఇద్దరి మృతి

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, మే 19 : గత గురువారం నాడు కృష్ణాజిల్లా గూడవల్లి సమీపాన ఒక లారీ ఎడ్లబండిని ఢీకొనడంలో ఇద్దరు మరణించారు. ఒకరు గాయపడ్డారు.

లారీ హైదరాబాద్ నుంచి విజయవాడ వెళుతుండగా అదేదిక్కులో ప్రయాణంచేస్తున్న ఎడ్లబండిని ఢీకొన్నది. బండిలో వున్నవారిలో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. ఒక ఎద్దు కూడా అక్కడే ప్రాణాలు విడిచింది. లారీ బోల్తా పడింది. గాయపడిన వ్యక్తిని నందిగామ ఆసుపత్రికి చేర్చారు. లారీ డ్రయివరును అరెస్టు చేశారు.

భారత్, సెనెగల్ నాయకులు శ్రీనగర్ రాక

శ్రీనగర్, మే 19: సెనెగల్ అధ్యక్షుడు శ్రీ లియోపాల్డ్‌సెడార్ సెంఘార్ నేటి ఉదయం విమానంలో యిక్కడకు వచ్చారు. భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సెనెగల్ విదేశాంగమంత్రి శ్రీ అస్సాసేసీ, భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ కూడా ఆయన వెంట వచ్చారు. ఉభయ దేశాల ప్రతినిధివర్గాల సభ్యులు కూడా అదే విమానములో ఇక్కడకు చేరుకొన్నారు.

భారతీయ ప్రతినిధివర్గంలో పెట్రోలియం, రసాయనాల శాఖామంత్రి శ్రీ డి. కె. బారువా, విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్ కూడా వున్నారు. ఇక్కడ వుండే రెండు రోజులూ భారతీయ సెనెగల్ ప్రతినిధి వర్గాలు రెండు దసాలు చర్చలు జరుపుతారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎల్. కె. జాఖర్, మంత్రి శ్రీ సయ్యద్‌నసీర్‌భాసీం ఉభయ దేశాల నాయకులకు స్వాగతం చెప్పారు.

సెనెగల్ అధ్యక్షుడు భారత ప్రధాని మొదటి విడత చర్చలను ఈ సాయంకాలం రెండు గంటల సేపు జరుపుతారు. ఉభయ దేశాల విదేశాంగమంత్రులు, అధికారులు కూడా ఈ చర్చల్లో పాల్గొంటారు.

—:o:—

ఇజ్రేల్, సిరియాలమధ్య ఒప్పందం కుదిరేసూచన

టెల్‌అవీవ్, మే 19: ఇజ్రేల్, సిరియాల మధ్య సేనల ఉపసంహరణపై ఒప్పందం కుదిరే అవకాశాలు కలవని అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీకిసింగర్ చెప్పారు.

ఆయన నిన్న సిరియా రాజధాని డమాస్కస్‌లో చర్చలు జరిపి ఇక్కడకు తిరిగి వచ్చారు. కిసింగర్ మరి కొన్ని రోజుల పాటు పశ్చిమాసియాలో పుంటారు. టెల్‌అవీవ్ రానానే ఇజ్రేలీ నాయకులతో రెండు గంటల పాటు సంభాషణలు జరిపారు. చర్చలలో పురోగతి కలదని ఇజ్రేల్ ప్రతినిధి చెప్పారు. కిసింగర్ రేపు దమాస్కస్ వెళ్లి ఏడవ విడత చర్చలు జరుపుతారు.

రైల్వే సమ్మెవల్ల పలురాష్ట్రాల్లో పరిశ్రమలమూత: సిబ్బంది ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, మే 19 : రైళ్లు రాకపోకలలో మామూలు పరిస్థితి రాలేదని రైల్వే సిబ్బంది సోరాబ్ జాతీయ సమన్వయ సంఘం ఇక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

కనీసం ఆహార ధాన్యాలు, బొగ్గు, పెట్రోలియం ఉత్పత్తులు కూడా రవాణా చేయడంలో రైల్వేలు పూర్తిగా విఫలమైనవని తెలిపారు.

బొగ్గు, లూబ్రికేటింగ్ ఆయిల్స్ ఇతర ముడిపదార్థాల కొరతవల్ల అనేక వేలమంది కార్మికులకు పని నిలిచిపోయిందని ఉత్తర ప్రదేశ్ బిహార్, ఒరిస్సా, గుజరాతు, పంజాబ్, హర్యానా రాష్ట్రాలలోని అనేక పారిశ్రామిక సంస్థలనుంచి తమకు టెలిగ్రాములు వస్తున్నవని జాతీయ సమన్వయ సంఘం ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ తెలియజేశారు.

ఉత్తరప్రదేశ్, హర్యానా, గుజరాత్‌లలోని విద్యుత్ కేంద్రాలు మూతపడే స్థితిలో ఉన్నవని పెక్కు చోట్ల సిమెంటు ఫ్యాక్టరీలు యిప్పటికే మూతపడినవని ఆయన చెప్పారు.

రైల్వే కార్మికుల వల్ల ప్రతి రోజు పనిచేసే గాంగ్‌మెన్‌లు, కీమన్‌లు సమ్మెలో ఉన్నారు వల్ల పెక్కు చోట్ల పట్టాలు తొలగడం జరుగుతున్నవని, అనేక ప్రాంతాలలో రైలుమార్గాలు సరిగాలేవని అందుచేత రైళ్లు పట్టాలు తొలగే సంఘటనలు ఎక్కువ కాగలవని ఈ ప్రతినిధి పేర్కొన్నారు.

భార్య అనుకొని మరో స్త్రీ హత్య: ముద్దాయికి 7 ఏండ్ల కఠిన శిక్ష

విజయనగరం, మే 19 : విజయనగరానికి దెందు పాతేగి రమణమ్మ అనే స్త్రీని హత్య చేసినందుకు రాజేట్లగూడెం సమీపంలోని కనకట్ల గ్రామ వాస్తవ్యుడు కటికరెడ్డి సత్యనారాయణకు మొదటి అదనపు సెషన్స్‌న్యాయమూర్తి శ్రీ బి. ఎస్. ఆనంద్ 7 సంవత్సరాల కఠిన కారాగారశిక్ష విధించారు.

నిందితుడు తన భార్య శీలాన్ని శంకించాడని జనవరి 29 వ తేదీన ఇక్కడ సినిమా థియేటర్ వద్ద తన భార్యే అనుకొని రమణమ్మను పొడిచి చంపివేశాడని ప్రాసిక్యూషనువారు చెప్పారు. ఎస్.పి. శ్రీ మోహన్ సింగ్ పర్యవేక్షణలో సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. పి. ఎస్. గిల్బర్ట్ కేసును దర్యాప్తు చేశారు.

స్వ. వి.

కిరుగూటుకు ఇద్దరి మృతి

ఉదయసంద్రం, మే 19: నిన్న అర్ధరాత్రి ఒక యింటిపై నిదురపోసినపుడు ఇద్దరు స్త్రీలు మరణించారు. ముగ్గురు బాలలు స్వల్ప ఆయాగురు తీవ్రంగా గాయపడ్డారు. వరం కురుస్తుంటే వారు ఆ యింట తలదాచుకున్నారు. వారు వ్యవసాయ కూలీలు. గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చారు.

బాంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహ్మాన్‌కు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి 16—న పాలం విమానాశ్రయంలో వీడ్కోలు చెప్పిన దృశ్యం.



రామగుండంలో సూపర్ థర్మల్ విద్యుత్కేంద్రం

హైదరాబాద్, మే 19 : దేశంలో సూపర్ థర్మల్ విద్యుత్‌కేంద్రం స్థాపనకు స్థల నిర్ణయంకోసం కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖ నియమించిన సంఘంవారు సింగరేణి బొగ్గు ప్రాతిపదికగా రామగుండం వద్ద 2000 మెగావాట్ల సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం స్థాపనకు గల అవకాశాన్ని పరిశీలిస్తున్నారు.

కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పారిశ్రామిక మండలి సమాఖ్య అధ్యక్షునికి పంపిన వర్తమానంలో ఈ విషయాన్ని తెలియజేసింది.

సూపర్ థర్మల్ విద్యుత్‌కేంద్రంలో ఆరంభంలోఒక్కొక్కటి 200 మెగావాట్ల శక్తిగల నాలుగు యూనిట్లు ఏర్పాటవుతాయి. ఆ తరువాత ఒక్కొక్కటి 500 మెగావాట్ల శక్తిగల రెండు యూనిట్లు ఏర్పాటవుతాయి. విద్యుత్ కేంద్రం, కేంద్ర ప్రభుత్వరంగంలో వుండాలా అన్న విషయాన్ని భారత ప్రభుత్వం నిర్ణయించి పరిశీలిస్తుంది.

అణుశక్తి శాఖకు చెందిన స్థల నిర్ణాయక సంఘం వారు దక్షిణాదిలోని యితర స్థలాలతో పాటు శ్రీ శైలం సమీపంలోని స్థలం గురించి కూడా పరిశీలిస్తున్నట్లు కేంద్ర మంత్రిత్వశాఖ ఆన లేఖలో తెలిపింది. అలాగే ప్రణాళికా కాలంలో త్రిశైలం ప్రాజెక్టు సాధ్యపయినంత మేరకు అదనపు నిధులను సమకూర్చే ప్రతిపాదన కూడా భారత ప్రభుత్వ పరిశీలనలో వున్నట్లు ఆ లేఖలో వివరించారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ రతన్ లాల్ డి. షా ఈ అనుకూల పరిణామాలపట్ల హర్షం వెలిబుచ్చారు.

—:o:—

పరవరరావు అరెస్టు

వరంగల్, మే 19 విప్లవ రచయితల సంఘం సభ్యుడు వరంగల్ సి. కె. ఎం. కళాశాల అధ్యక్షుడు శ్రీ పి. వరవరరావును పోలీసులు నిన్న హనుమకొండలోని ఆయన నివాసంవద్ద అరెస్టు చేశారు.

శ్రీ వరవరరావును హైదరాబాద్ తరలిస్తున్నారు. ఒక కుట్రకేసు సందర్భంగా ఈ అరెస్టు జరిగింది.

మే 25 న రాయలసీమ ఎం. పి.లు, ఎం.ఎల్.ఏల సమావేశం

హైదరాబాదు, మే 18 : రాయలసీమ ప్రజాళికా, అభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ కె. వి. పరవస్తు, పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. వెంకటసుబ్బయ్య, శాసన సభ్యుడు శ్రీ టి. పరసింహారెడ్డి, మాజీమంత్రులు సమితి అధ్యక్షుడు శ్రీ జయరామకృష్ణారెడ్డి ఈ దిగువ ప్రకటన చేశారు:

కృష్ణా జలాలను రాయలసీమలోని బుర్రిపల్లి పీడిత ప్రాంతాలకు వినియోగించు జేసే విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సచ్చ నెప్పగల కార్యక్రమాన్ని గురించి చర్చించి, అలాంటి కార్యక్రమాన్ని రూపొందించడానికి రాయలసీమ ప్రాంతంలోని శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, పార్లమెంటుసభ్యులు, జిల్లాపరిషత్ అధ్యక్షుల, పంచాయితీ సమితి అధ్యక్షుల సమావేశాన్ని మే 25న తిరుపతిలో జరుపదలిచారు. రాయలసీమ అభివృద్ధికి సంబంధించిన అన్ని అంశాలను కూడా ఈ సమావేశం చర్చిస్తుంది.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 19 : విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 105.8 డిగ్రీలు. (ఫారన్‌హీట్).

తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు కోసం ప్రధానికి విజ్ఞప్తి

హైదరాబాద్, మే 19: చిన్న రాష్ట్రాల ఏర్పాటుద్వారానే ప్రస్తుతం వున్న బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగలమని ; చిన్నరాష్ట్రాల ఏర్పాటు తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుతో ప్రారంభించాలని తెలంగాణా హక్కుల రక్షణ సంఘం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి సూచించింది.

సంఘాధ్యక్షుడు శ్రీ సి. ప్రేమ్‌లవంట్ ప్రధానికి ఒక లేఖ వ్రాస్తూ తెలంగాణాలో అనంతస్థితి నిన్నమొన్న రోజులోజు పెరిగి పోతున్నదని ఇదే పరిస్థితి కొనసాగినట్లయితే ఈ ప్రాంతం యావత్తూ తిరిగి పెద్ద ఉద్యమానికి గురి అయ్యే రోజు ఇంకెంతో దూరంలో లేదని పేర్కొన్నారు.

రాష్ట్ర జనాభాలో మూడింట రెండు వంతులు వున్న ఆంధ్రులను బుజ్జగించడానికి రూపొందించిన అధిక ప్రచారం చేయబడిన అలు సూత్రాల పరకం పరిస్థితిని మరింత విషమింప జేసిందని ఆయన అన్నారు.

శ్రీ ఆనంద తన లేఖ పూర్తి పాఠాన్ని నేడిక్కడ పత్రికలకు విడుదల చేశారు. ప్రత్యేక రాష్ట్రసాధన కోసం జిల్లా తాలూకా సంఘాలలో సంప్రతించి ప్రాంతీయ సదస్సు నొకదానిని ఏర్పాటు చేస్తున్నామని ఇందులో కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుందని ఆయన చెప్పారు. చాలామంది శాసన సభ్యులు పార్లమెంటు సభ్యులు ఉద్యమంలో చేరడానికి తమ సంసిద్ధతను వెలిబుచ్చారని ఆయన అన్నారు. నారి పేర్లను పెట్టడించడానికి ఆయన నిరాకరించారు.

రిజ్‌జాలిక్, మే 19: లయన్‌లాండ్ ప్రభుత్వం తన కరెన్సీ క్రోనా విలువను తగ్గించినట్లు ఆ దేశపు కేంద్ర బ్యాంకు ప్రకటించింది.

భారత్ అణుశక్తి చరిత్ర

న్యూఢిల్లీ, మే 19 : భారత అణుశాస్త్రజ్ఞులు అణ్వస్త్రాల తయారీని గురించిన సాంకేతిక అంశాలపై పరిశోధన జరుపుతున్నట్టు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి పార్లమెంటులో ప్రకటించారు. మూడున్నర సంవత్సరాల అనంతరం శాంతియుత ప్రయోజనాలకు ఉద్దేశించిన భూగర్భ అణ్వస్త్ర పరీక్ష జరిగింది.

శాంతియుత ప్రయోజనాలను అణుశక్తి వినియోగానికి సంబంధించిన ప్రభుత్వ విధానంలో భూగర్భ అణ్వస్త్ర పాటవ పరీక్షలు" కూడా చేరిపోవట్టు 1970 నవంబర్ 26న శ్రీమతి గాంధి లోక్‌సభలో ప్రకటించారు.

అంత వరకు భారతదేశం అణు విద్యుత్ కర్మాగారాల కోసం అణుశక్తి వినియోగిస్తూ వచ్చింది. ఆ తర్వాత అప్పటి అణుశక్తి సంస్థ అధ్యక్షుడు స్వర్గీయ డాక్టర్ విక్రమ్ సారాభాయ్ ఈ కొత్త విధానానికి ప్రాతిపదిక కల్పించారు.

స్వాతంత్ర్యం సిద్ధించిన తొలి సంవత్సరాలలో భారత తొలిప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ అణుశక్తి వినియోగాన్ని అణుశక్తి సంస్థను ఏర్పాటు చేశారు. స్వర్గీయ డాక్టర్ హోమి జి.భాభా కార్యక్రమ నిర్మాత.

అణుశక్తి ఉత్పత్తి కార్యక్రమం చేపట్టాలని భారత్ నిర్ణయించిన నాటికే బొంబాయిలోని టాటా ప్రాథమిక పరిశోధనా సంస్థను, ఆయన నెలకొల్పి శాస్త్రజ్ఞులకు శిక్షణ నివ్వడం ప్రారంభించారు.

అణుశక్తి శాఖ కార్యదర్శిగాను, అణుశక్తి సంఘం అధ్యక్షుడుగాను డాక్టర్ భాభా అణుశక్తి ఉత్పత్తికి కావలసిన ముడిపదార్థాల అన్వేషణ ప్రారంభించారు. ఆ తర్వాత అణుపరిశోధనా రియాక్టర్లను, అణువిద్యుత్ రియాక్టర్ల నిర్మాణం ప్రారంభించారు.

భారతలోని అణువిద్యుత్ కర్మాగారం 1969లో ఉత్పత్తి ప్రారంభించింది. డాక్టర్ భాభా పథకాల ప్రకారం భారత్‌లో నిర్మింపబడిన అణుశక్తి కర్మాగారాలు, అణుశక్తి ఉత్పత్తికి సంబంధించిన పదార్థాలు, యంత్రాల విషయంలో భారత్‌ను స్వావలంబనచేశాయి.

అణుశక్తి శాఖను విజయవంతంగా నిర్వహిస్తూవచ్చిన నెహ్రూ, లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీమతి గాంధిల నాయకత్వంలో భారత్ శాంతియుత ప్రయోజనాలకే అణుశక్తిని వినియోగిస్తుండన్న విధానాన్ని పదేపదే పునరుద్ఘాటిస్తూవచ్చింది.

—:o:—

డాక్టర్ ఫరీదీ మృతి

లక్నో, మే 19 : అఖిల భారత ముస్లిం మజ్లిస్ అధ్యక్షుడు డాక్టర్ ఎ. జె. ఫరీదీ తన 61వ ఏట నేటి ఉదయం ఇక్కడ మరణించారు.

డాక్టర్ ఫరీదీ చాలా కాలంగా అస్వస్థులుగా ఉన్నారు. చికిత్స కోసం గత ఏడాది మాస్కో, లండన్‌లు వెళ్లివచ్చారు. ఆయనకు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

రైల్వే సిబ్బందితో ప్రతిపక్ష నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, మే 19 : రైల్వే సిబ్బంది సమ్మె విషయమై ఏర్పడిన ప్రతిష్టంభన తొలగించడానికి నిన్న ప్రధానితో తాము జరిపిన చర్చలను గురించి ప్రతిపక్ష నాయకులు నేడు రైల్వేసిబ్బంది జాతీయ కార్యాచరణ సంఘం సభ్యులకు వివరించారు.

రైల్వే సిబ్బంది సమస్యను సామరస్యంతో పరిష్కరించే విషయంలో తాము చేయతగిన కృషి చేశామని వారు చెప్పారు.

గౌరవప్రదమైన పరిష్కార సాధనకు పార్లమెంటు వెలుపలి రాజకీయ పార్టీలు సెంట్రల్ ట్రేడ్‌యూనియన్ సంస్థలు, రైల్వే సిబ్బంది జాతీయ కార్యాచరణ సంఘం తమ కృషి కొనసాగించాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ కృషికి తాము అన్ని విధాల సహకరించగలమని వారు పేర్కొన్నారు.

ప్రతిపక్ష నాయకులు సమ్మె పరిస్థితిని గురించి తమలో తాము సమీక్షించుకున్నారు. శ్రీ ఎస్. ఎస్. మిశ్రా (సంస్థా కాంగ్రెసు) అధ్యక్షతన జరిగిన సమావేశానికి శ్రీ సమర్‌ముఖర్జీ (వామ) భూపేష్‌గుప్తా (మిక) మధుదండావతే (సోష) జగన్నాథరావు జోషి (జనసంఘం) హాజరయ్యారు.

జయ ప్రకాశ్ సూచన

వెల్లూరు, మే 19 : దక్షవారీ కార్యక్రమంగా సంప్రదింపులు సాగాలన్నది తన అభిప్రాయమని రైల్వేలో సమ్మెపై వ్యా

రైల్వేపనివారి సాధక బాధకాల పరిశీలనకు యోచన

న్యూఢిల్లీ, మే 19 : అన్ని రైల్వేజోనుల లోను అధిక సంఖ్యలో పనివారు విధి నిర్వహణకు ఎప్పుడైనా పదకొండు రోజులుగా సాగుతున్న సమ్మె దాదాపు విఫలమైనట్టే రైల్వే అధికారులు భావిస్తున్నారు. సమ్మె ఉపసంహరించవలసే సంప్రతింపులు జరుపరాదని ప్రభుత్వం గట్టి వైఖరిని ప్రదర్శించింది. సమ్మె నాయకులు ఈ వాదాన్నిత్రోసి వచ్చారు. అందువల్ల ఉభయ సామ్యమైన ప్రతిపత్తి కలిగేలా లేదు.

పనిలోకి తిరిగివస్తున్న వారికి కూడా కొంత గునుపు ఉండవచ్చునని భావిస్తున్నారు. ఇలాంటి భావాలను తొలగించి మామూలు వాతావరణం ఏర్పాటు చేయడానికి ఏమి చేయాలని రైల్వేశాఖ పరిశీలిస్తోంది.

సరసమైన సాధక బాధకాల పరిశీలించి సాధ్యమైనంత మేరకు తొలగిస్తామని రైల్వే పనివారికి హామీ యిస్తూ, ప్రధాని విజ్ఞప్తి చేయవచ్చునని ఒకభావన.

మే ఆరవతేదీ వరకు సాగిన సమాలోచనలలో కొన్ని అంశాలపై ఒప్పందం జరిగింది. వాస్తవంగా ఏ విషయాలపై ఒడంబడిక కుదిరిందన్న అంశంపై రైల్వేపనివారి ప్రతినిధులకు, ప్రభుత్వానికి మధ్య కొంత వివాదం ఉంది. కాగితాలమీద ఎవరూ సంతకాలు చేయలేదు.

ప్రభుత్వానికి రైల్వేపనివారి ప్రతినిధులకు మధ్య ఒప్పందం కుదిరిన అంశాల రైల్వే శాఖ వివరించి వాని అమలుకు ప్రయత్నించవచ్చునని తెలుస్తున్నది. 300 మందికిపైగా రైల్వేపనివారు గల కాలనీలో చౌకదుకాణాలు ప్రారంభించడానికి ప్రభుత్వం అంగీకరించింది. ఆహారధాన్యాల అమ్మకంకు సబ్సిడీ ఉండదు. రైల్వే పనివారే వీటిని నిర్వహిస్తారు. నిర్వహణ ఖర్చు రైల్వేశాఖ భరిస్తుంది.

ఈ దుకాణాలకు సరకులు సప్లయి చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను రైల్వే శాఖ కోరింది.

పని గంటలపై మియాభాయ్ ట్రిబ్యునల్ తీర్పును రైల్వేశాఖ అంగీకరించింది.

——:o:——

పాలఉత్పత్తి

మెరుగుదల కృషి

విజయవాడ, మే 19 : ఆంధ్రప్రదేశ్‌లో పాల ఉత్పత్తిలో గణనీయమైన అభివృద్ధిని సాధించారు. అయితే గతరెండు సంవత్సరాలలో బాగా దెబ్బతిన్నదని పాడిపరిశ్రమ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టరు డాక్టరు పి. కృష్ణారావు అన్నారు. పాలప్రాజెక్టు పనివారల అధికారుల సమావేశంలో ప్రసంగించారు. ఈ ఉత్పత్తిని తిరిగి పునరుద్ధరించడం కార్పొరేషన్ లక్ష్యమన్నారు.

డైరెక్టరు ఇన్‌ఛార్జి (శ్రీ డి. సంజీవరెడ్డి), పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టరు డాక్టరు వి. నారాయణరావు ప్రసంగించారు.

——:o:——

విజయవాడలో

రవ్వ విడుదల

విజయవాడ, మే 19 : విజయవాడ సూపర్ బజార్ డిపోలో మేలెస్ కొటా రవ్వ ఇస్తున్నట్లు సూపర్‌బజార్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. ప్రభాకరరావు తెలియజేస్తున్నారు. ఎ. కార్డులవారికి ఒక కిలో, బి. కార్డులవారికి అరకిలో యిస్తారు.

భూ గర్భంలో భారత్ జరిపిన అణుశక్తి పరీక్ష వివరాలు

న్యూఢిల్లీ, మే 19 : కేవలం శాంతియుత ప్రయోజనాలకోసమే అయినప్పటికీ భారతదేశం నిన్న ఒక అణుశక్తి సాధనాన్ని విజయవంతంగా పరీక్షించి, అణుశక్తి రంగంలో ఐదు అగ్రరాజ్యాల సరసన నిలిచిన విషయాన్ని వివరించింది. ప్రేలుడు లోపల సంభవించే పద్ధతిని ఈ ప్రయోగంలో వినియోగించారు.

పదిసంవత్సరాల పదిహేను కిలోటన్నుల విధ్వంసక శక్తి కల ఈ అణుశక్తి సాధనాన్ని ఈ ఉదయం 8—05 గంటలకు పశ్చిమ భారతదేశంలోని ఒక అజ్ఞాత ప్రదేశంలో ప్రేల్చారు. ఈ ప్రయోగం పూర్తిగా విజయవంతం అయింది. దీనివల్ల ఎలాంటి విపరిణామాలు సంభవించలేదు.

ప్రాథమిక సమాచారాన్ని బట్టి ప్రయోగం విజయవంతమైనట్లు స్పష్టమవుతున్నదనీ, సవివరంగా అనుశీలనం జరపడానికి కొంత వ్యవధి పడుతుందని భారత అణుశక్తి సంఘం అధ్యక్షుడు డాక్టరు హెచ్. ఎన్. సేథ్నా నిన్న సాయంత్రం పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెల్పారు.

ప్రయోగం చాలా చక్కగా జరిగిందనీ, శాస్త్రవేత్తలను ఇందుకు అభినందిస్తున్నామనీ కొద్దిసేపు విలేఖరుల గోష్ఠిలో పాల్గొన్న ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీఅన్నారు.

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే వినియోగించుకోవాలన్న భారతదేశం విధానాన్ని పునరుద్ఘాటిస్తూ, ఇది యావద్దేశానికి గణనీయమైన విజయమని ప్రధాన మంత్రి అన్నారు.

ఈ శాంతియుత ప్రయోగం వార్తను భారత అణుశక్తి సంఘం నిన్న మధ్యాహ్నం 1 గంటకు ఎలాంటి వివరాలు తెల్పకుండా వెల్లడించింది. డాక్టరు సేథ్నా, భాభా అణుశక్తి పరిశోధనా సంస్థ డైరెక్టరు డాక్టరు ఆర్. రామన్న ప్రయోగం జరిగిన ప్రాంతం నుంచి హటాహటిన వివరాలలో ఇక్కడకు వచ్చి, సాయంత్రం హడావిడిగా విర్రవీగుచేయబడిన పత్రికా విలేఖరులగోష్ఠిలో కొన్ని వివరాలు తెల్పారు.

ఈ సాధనం పది మంచి పదిహేను కిలోటన్నుల విధ్వంసక శక్తికలదని డాక్టరు సేథ్నా వెల్లడిస్తూ, అణుశక్తి సాధనాల ప్రేలుళ్లను నమోదు చేయడానికి ప్రపంచ వ్యాప్తంగా గల సాధనాలు భారతదేశం జరిపిన ప్రయోగాన్ని నమోదుచేసి ఉండాలని విదేశ పత్రికా విలేఖరుల వైపు తిరిగి అన్నారు.

ప్రయోగం విజయవంతంగా జరిగినట్లు న్యూఢిల్లీకి వార్త అందగానే శ్రీమతి ఇందిరాగాంధి రాష్ట్రపతిని కలుసుకుని ఆ సంగతి చెప్పారు. ఆనంతరం కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘ సభ్యులకు, ఆ తరువాత మంత్రివర్గ సభ్యుల సందనీ పిలిపించి వారికి కూడా చెప్పారు.

మధ్యాహ్నం విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్ ఈ వార్తను, భారత అణుశక్తి సంఘం అధికారరీత్యా జారీచేసిన ప్రకటనను అందజేయడానికి అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్ సహా ప్రధానమైన రాజ్యాల దవ్వుత్ప్రతినిధులను పిలిపించారు.

నిన్న జరిగిన ప్రయోగం పూర్తిగా భారతదేశం జరిపినదేనని, ఇందులో భారతీయ సాధన సంపత్తి మాత్రమే వినియోగించబడిందనీ డాక్టరు సేథ్నా సాయంత్రంనొక్కి చెప్పారు.

ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న పార్లమెంటు రేసర్చ్‌లో ఉంది. మా వైఖరి ఇప్పటికీఅదే' అని విదేశాంగశాఖ ప్రతినిధి వ్యాఖ్యానించారు.

జపాన్ విచారం

భారతదేశం అణుశక్తి సాధనాన్ని పరీక్షించినందుకు జపాన్ అధికారరీత్యా విచారం వ్యక్తం చేసింది.

భారతదేశం ప్రయోగం ప్రపంచ ప్రజాభిప్రాయానికి ఎరుగుదమనీ, అణ్వస్త్ర వ్యాప్తిని జపాన్ ఎల్లప్పుడూ వ్యతిరేకిస్తూ వచ్చిందనీ జపాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి శ్రీ సుగుమురివాయ్‌జో అన్నారు.

టాస్ ప్రకటన

భారతదేశం అణుశక్తి సాధనాన్ని పరీక్షించిందని సోవియెట్ అధికార వార్తా సంస్థ టాస్ నిన్న ప్రకటించింది. అయితే భారతదేశం శాంతియుత ప్రయోజనాలకే ఈప్రయోగం జరిపిందని అది నొక్కి చెప్పింది.

బి. బి. సి. ప్రకటన

భారతదేశం తన మొట్ట మొదటి అణుశక్తి సాధనాన్ని పరీక్షించి, ప్రపంచంలో ఆరవ అణ్వస్త్ర రాజ్యమైనదని బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ నిన్న ప్రకటించింది.

చైనా మౌనం

పెకింగ్, మే 19 : అణుశక్తి సాధనాన్ని పరీక్షించినట్లు భారతదేశం చేసిన ప్రకటనపై ఎలాంటి వ్యాఖ్యా చేయడానికి చైనా అధికార వర్గాలవారు నిన్న రాత్రి నిరాకరించారు. అణ్వాయుధాల సమస్యపై చైనా అభిప్రాయాలు అందరికీ తెలిసినవేనని వారు అన్నారు.

అమెరికా విచారం

భారతదేశం అణ్వస్త్ర రాజ్యాల కూటమిలో ప్రవేశించినందుకు అమెరికా నిన్న విచారం వ్యక్తం చేసింది.

"ప్రపంచ సుస్థిరతను దెబ్బతీయగల అణ్వస్త్ర వ్యాప్తిని అమెరికా ఎల్లప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉన్నది. మా వైఖరి ఇప్పటికీఅదే' అని విదేశాంగశాఖ ప్రతినిధి వ్యాఖ్యానించారు.

జపాన్ విచారం

భారతదేశం అణుశక్తి సాధనాన్ని పరీక్షించినందుకు జపాన్ అధికారరీత్యా విచారం వ్యక్తం చేసింది.

భారతదేశం ప్రయోగం ప్రపంచ ప్రజాభిప్రాయానికి ఎరుగుదమనీ, అణ్వస్త్ర వ్యాప్తిని జపాన్ ఎల్లప్పుడూ వ్యతిరేకిస్తూ వచ్చిందనీ జపాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి శ్రీ సుగుమురివాయ్‌జో అన్నారు.

టాస్ ప్రకటన

భారతదేశం అణుశక్తి సాధనాన్ని పరీక్షించిందని సోవియెట్ అధికార వార్తా సంస్థ టాస్ నిన్న ప్రకటించింది. అయితే భారతదేశం శాంతియుత ప్రయోజనాలకే ఈప్రయోగం జరిపిందని అది నొక్కి చెప్పింది.

బి. బి. సి. ప్రకటన

భారతదేశం తన మొట్ట మొదటి అణుశక్తి సాధనాన్ని పరీక్షించి, ప్రపంచంలో ఆరవ అణ్వస్త్ర రాజ్యమైనదని బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ నిన్న ప్రకటించింది.

చైనా మౌనం

పెకింగ్, మే 19 : అణుశక్తి సాధనాన్ని పరీక్షించినట్లు భారతదేశం చేసిన ప్రకటనపై ఎలాంటి వ్యాఖ్యా చేయడానికి చైనా అధికార వర్గాలవారు నిన్న రాత్రి నిరాకరించారు. అణ్వాయుధాల సమస్యపై చైనా అభిప్రాయాలు అందరికీ తెలిసినవేనని వారు అన్నారు.

రైలు ప్రమాదంలో 23 మందికి గాయాలు

కలకత్తా, మే 19 : మొన్నరాత్రి భద్రేశ్వర్ సమీపంలో రైలుప్రమాదం జరిగింది. ఇద్దరు రైల్వే పనివారు, ముగ్గురు పోలీసులు సహా 23 మంది గాయపడ్డారు. నిలబడిన గూడ్సు రైలుబండి వెనుకభాగంను బండెల్ హావురా—సబర్బన్ రైలు ఢీకొన్నది. గాయపడిన వారిలో నలుగురు ఆసుపత్రిలో ఉన్నారు. ప్రథమ చికిత్స తరువాత మిగతావారు వెళ్లిపోయారు. బండెల్, బుర్రా వన్‌ల నుండి వచ్చిన రైల్వ బండ్ల మోటారుమెన్ సమయస్ఫూర్తితో వ్యవహరించి పెద ప్రమాదం జరుగకుండా తప్పించారు. వారి ఇరువురికి ఆయాదేశీయందల రూపాయల నగదు బహుమతి యిచ్చారు.

——:o:——

బందరు లయన్స్‌క్లబ్

బందరు, మే 19 : స్థానిక లయన్సు క్లబ్ అధ్యక్షులుగా శ్రీ పి. రంగారావు, కార్యదర్శిగా శ్రీ పి. వి. నారాయణరాజు, సం. కార్యదర్శిగా శ్రీ పి. సి. పాల్, కోశాధికారిగా శ్రీ సి.హెచ్. రాజారావు ఎన్నికైనారు.

బాక్రిల్స్

బొంబాయి, మే 19 : సూక్ష్మజీవుల నాశనానికి ఇంతవరకూ యాంటిబయోటిక్స్‌ని వాడటంతప్ప గత్యంతరం లేదనుకొన్నారు. రోష్ సంస్థ అంతర్జాతీయ పరిశోధన ప్రయోగశాల 'బాక్రిల్స్' అనే కొత్త మందుని తయారు చేసింది. రోగ కారకములైన సూక్ష్మక్రిములను ఇదిఅంతంచేస్తుంది. యాంటిబయోటిక్స్ వాడటంవల్ల కలిగే దుష్ఫలితాలు ఇందులో చాలా తక్కువ అంటున్నారు. ఈ బాక్రిల్స్ తయారీలో 'సల్ఫా పెప్టోన్బోర్' అనే శక్తివంతమైన ఔషధ పదార్థం ఉపయోగింపబడింది. బాక్రిల్స్‌ని మొట్టమొదటిసారిగా భారత్, పాక్ యుద్ధంలో ఇండియాలో వాడటం జరిగిందని రోష్ సంస్థ వారు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

వియన్నా, మే 19: ఆస్ట్రియా తన షిల్లింగ్ విలువను మూడు శాతానికి తగ్గించినట్లు ఆస్ట్రియా జాతీయ బ్యాంకు ప్రకటించింది.

"అన్నీ వున్న సమర్థుడు"

ఇతగాడు నటించిన చిత్రాలని నేను చూసినప్పుడే ఆనందోన్నాను డిమాండు పెరిగి నటుడు అవుతాడని. ఇతడు పూర్వజన్మలో ఆ చిత్రంలో నటించాడు.

తరువాత నాగేశ్వరరావు—శారద జంటగా తులునా నటించిన మరొక చిత్రంలోయితడే నటనను చూశాను. నాచురల్‌గా నటించాడు అనిపించింది.

మొన్నీమధ్య విడుదలయిన విన్నవి వీరుడి చిత్రంలో చిన్నపాత్రను మిన్నగా చేశాడు. ఒక చిత్రంలో భారతికి ప్రేమికుడిగా నన్నన్నాడు.

ప్రముఖ హాస్య నటుడు దర్శకత్వంచేస్తున్న చిత్రంలో అన్ని రసాలు మిళితమై యున్న కష్టమైన భూమికను ధరిస్తున్నాడు.

ఇతడికి నటుడికి కావలసిన క్వాలిఫికేషన్లు అన్నీ వున్నాయి. నుడి కలిసి వస్తే, కథానాయకుడి బదులో చేరడం తథ్యం. ఇతడి పేరు (శీధర్. ఇటర్ లోజులను అశించే కళాకారుడు.

చిత్రసమీక్ష:

దో ఆంఖే

ఇద్దరు కొడుకులున్న తండ్రికి ఆ యిద్దరు కొడుకులు రెండు కళ్లు లాంటివారు. ఆ యిద్దరిలో ఒకడు సజ్జనుడై రెండోవాడు దుర్మార్గుడు, దొంగ అయినప్పుడు ఆ తండ్రి పడే బాధ వర్ణనాతీతం. ఎల్. వి. ప్రసాద్‌వారి "దో ఆంఖే" రంగుల చిత్రంలో తండ్రిగా ఆశోక్‌కుమార్ ప్రదర్శించిన నటన ప్రేక్షకుల హృదయాలలో ఆయనకు గల స్థానాన్ని మరింత పటిష్టం చేసేదిగా వున్నది. పెద్ద కొడుకు మంచివాడుగ బిశ్వజిత్ నటించాడు. రెండో కొడుకుగా దొంగల నాయకుడుగా దేవ్‌ముఖర్జీ హుందాగా వున్నాడు. రేఖా అచలా నదివేవ్ జోహార్ ప్రభృతులు కూడా ఈ చిత్రంలో వున్నారు.

గుల్షన్‌నందా కథను ఆజయ్‌బిశ్వాస్ డైరెక్ట్ చేశారు. వర్మామారుక్ పాటలలో ఒకటి రెండు బాగున్నాయి. సంగీతం హన్సరాజ్ బహల్ సమకూర్చారు. ఆనంద్ వి. గాస్టీన్ ఫోటోగ్రాఫీ ఈ చిత్రానికి మంచి ఆకర్షణ. ఇది చాలాకే విడుదల.

త్రిజాకీ యమదర్శనం

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యాన హైదరాబాద్ ఫ్రెండ్స్ ఆర్ట్ థియేటర్ వారు మే 18 వ తేది రాత్రి విజయవాడ నెహరుండ్ల హాలుమందిరాలు గ్రంథాలయంలో ప్రదర్శించిన "త్రిజాకీ యమదర్శనం" నాటకం సాంకేతికంగా ప్రశంసనీయంగా వున్నది. నాటకం యితివృత్తం జానపదమే అయినా ఈ నాటి పరిస్థితి పై అది మంచి వ్యాఖ్యానం అని చెప్పవచ్చు. రజయిత గోపాలకృష్ణ అబ్బూరి వ్రాసిన మాటలు దుర్యోధనుడు శ్రీకాముల నేర్పరితనం మొత్తం 40 మందికి పైగా గల నటీనటుల క్రమశిక్షణతో కూడిన నటన నాటకాన్ని రసవత్తరం చేశాయి. విష్ణుశర్మపాత్ర మొదట్లోకొత్తగానే వున్నా తరువాతి కొంత విసుగనిపిస్తుంది. ఒకే సెట్‌లో నెల్లూరు— నీడ ప్రక్రియతో మూడు రకాల దృశ్యాలను చూపించడానికి జరిగిన ప్రయత్నం బాగున్నది. మోహన్ దాస్ పర్కుటి సంగీతం అందించారు. యిలాంటి సమర్థనంకు అటు ప్రభుత్వం నుంచి, ఇటు ప్రజలమంచి కూడా ప్రోత్సాహం చాలా అవసరమనిపిస్తుంది.

(వి. ఆర్.)

మాడూరిసమస్య

గంపలగూడెం బావి

(10రూ.లుబహుమతిపొందినలేఖ)

అయిదువేల జనాభాగల గంపలగూడెంకి ఒకటే బావి.

సి. హెచ్. కిరణ్మయి, కేరాఫ్ వేరు గుంట్ల సత్యనారాయణగారు, గంపలగూడెం పోష్టు, తిరువూరు తాలూకా, కృ. జి.

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. వైశాఖ బ. త్రయోదశి: 1974 వ సం. మే 20 సోమవారం సూ: బ. త్రయోదశి : ఉ.5.49, చతుర్థశి: తె. 4.11, అశ్వని: ఉ. 9.42 వర్జ్యం : ఉ. 5.46 మొదలు 7.20 వరకు.

1974 వ సం. మే 21 మంగళవారం మం: బ. అమావాస్య: రా. 2.04, భరని : ఉ. 8.43, వర్జ్యం : రా. 8.00 మొదలు 9.30 వరకు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు వాయిదా

హైదరాబాదు, మే 19: 1974 మే 27 నుంచి ప్రారంభం కావలసిన ఇంటర్ ప్రథమవేలు అభ్యర్థుల ప్రాక్టికల్ పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు, కొత్త తేదీలు త్వరలో ప్రకటించనున్నట్లు ఇంటర్‌మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డు సెక్రటరీ ప్రకటించారు.

దినఫలం

20-5-1974 సోమవారం

శక సం. 1896 వైశాఖ మాసం 30

★ మేషం : ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ వృషభం : అధిక వ్యయం జరుగుతుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషికి ఆటంకాలు వస్తాయి.

★ మిథునం : వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సహవాసములో కూడిన వ్యవహారాలు బాగుంటాయి.

★ కర్కాటకం : అధికారులవలన జరగవలసిన వ్యవహారాలుబాగుంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

★ సింహం : మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

★ కన్య : వ్యాపారంలో శ్రమకలుగుతుంది. ఆరోగ్యం బాగుండదు. అనవసరమైన వ్యయం చేస్తారు.

★ తుల : భాగస్వాములతో కలసివేసే వ్యాపారాలు లభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి.

★ వృశ్చికం : ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి.

★ ధనుస్సు: వృత్తిలో సూతనావకాశాలు లభిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి.

★ మకరం : ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

★ కుంభం : వృత్తిలో సాటివారిపోటీ తగ్గుతుంది. మిత్రులకు సహాయం చేస్తారు.

★ మీనం : వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. సూతన విషయాలను తెలుసుకొంటారు.

— మహేష్.

ప్రకటన

25వ డ్రా ఫలితములు

1397 కొండూరు సరసరాజు, పెదరావపాలెం
1102 కంభంపాటివెంకట్రామయ్య క్రోసూరు
893 పల్లెబోయిన అదిలక్ష్మమ్మ, యడవల్లి.
1366 మీనూరి వెంకటసుబ్బారావు, చీరాల
1373 జాగర్లమూడిసమలమ్మ, కనిగిరి.

జనతా సైన్నియల్ కార్పొరేషన్, చీరాల.

ప్రకటన

25వ డ్రా ఫలితములు

919 కొత్తపల్లి పద్మనాభరావు, బీమవరం.
718 పోతవరపు వెంకట్నోర్లు, ఒంగోలు.
430 కె. వెంకటేశ్వరరెడ్డి, చీరాల.
832 కళ్లెమ్మెట్ట సుబ్బారావు, బి. పేట.
999 కె. గోవిందయ్య

శ్రీ వెంకటాచాలకునుము హరనాథ్
సైన్నియల్ కార్పొరేషన్, చీరాల.

పోలీసు పోయినది

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మచిలీపట్నం డివిజనల్ ఆఫీసు:

పల్లెపోలు శాంబు పోదామిని జీవితముపై ఎల్. ఐ.సి. ఆఫ్ ఇండియా, మచిలీపట్నం వారు జారీ చేసిన నెం. 36487261 మరియు 36521203రు పాలీసులు పోయినట్లుగోటీసు వచ్చినందున ఈ తేది నుండి ఒక నెలలోగా మాకు ఎట్టి ఆక్షేపణలు రానిచో డూప్లికేటు పాలీసులు జారీ చేయగలము.

మచిలీపట్నం తేది 19-5-74 } (సం.) ఎస్. టి. రాజు, సీనియర్ డివిజనల్ మేనేజరు

చెరుకూరు గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

Roc. No.36/74 Dated 13-5-74

ప్రకాశంజిల్లా చీరాల తాలూకా చెరుకూరు గ్రామ పంచాయితీ ఏర్పాటులో ఈ దిగువ పదవివారించిన పనులు చేయుటకుగాను సీల్డు టెండర్లు ది 27—5—74వ తేదీ సోమవారము సాయంత్రము గం. 3—00ల వరకు యీ పంచాయితీ కార్యనిర్వహణాధికారి గారిచే గాని వారిచే అనుమతి పొందిన వారిచేగాని తీసుకొనబడును. టెండర్లు అదేరోజు సాయంత్రము గం. 3—30 లకు పోజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. యితర వివరములు ఆఫీసు పనివేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

(1) పోకూరు సీతారామయ్య గారి యింటివద్దనుండి జంగిలివెంకయ్యగారి ఇంటి వరకు సిమెంటురోడ్డు వేయుట.
ఎస్టిమేటు మొత్తం : రు. 3000.
చెల్లించవలసిన ధరావత్తు : రు. 150.

(2) వోలుపెట్టివెంకటేశ్వర్లుగారియింటి వద్దనుండి దాసరి అప్పయ్యగారి యింటివరకు సిమెంటురోడ్డు వేయుట..
ఎస్టిమేటు : రు. 1010.
చెల్లించవలసిన ధరావతు : రు. 50.

(3) కొమ్మమూరు కెనాలువద్దనున్న మురుగు కాల్వను చెరుకూరు బిల్లకట్టు వద్ద రాతితో కాలిబాట వంతెన కట్టుట.
ఎస్టిమేటు మొత్తం : రు. 2100.
చెల్లించవలసిన ధరావత్తు : రు. 105.

(సం.) ఎ.ఎస్.ఆర్.కృష్ణమూర్తి,
కార్యనిర్వహణాధికారి,
చెరుకూరుగ్రామపంచాయితీ

ట్రయినింగ్

రేడియో మెకానిక్స్, స్టేషన్ మాస్టర్లు, టెలిఫోన్ ఆపరేటర్ల ఉద్యోగాలకు శిక్షణ ఇవ్వబడును. పూర్తి వివరాలకు 50 పైసల స్టాంపులు ఈక్రింది అడ్రసుకు పంపాలి.
A. P. T. T. College (Recognised) Tilak Road, Tirupati.

ఇల్లు కావలెను

విజయవాడలో లేదా తెనాలిలో సిటీ సెంటర్లో, నీళ్ల, విద్యుత్ ప్రాథమిక సౌకర్యాలు ఉన్న ఇల్లు కొనుటకు కావలెను. అద్దె సుమారు రు. 15 వేలు. ప్రత్యామ్నాయ సిద్ధముగా ఉన్నవారు — వి. ఎస్. అవధాని, 35, ఆర్మ్‌గామ్ వీధి, మద్రాసు—600013 వివరముగా వ్రాసేది.

EDUCATIONAL

B.Ed.,LL.B.M.A.Direct Final ('74 Exam.in Dec.,74)Lastdate 31.5 74;B.A.B.Com,B.Sc without P.U.C./P.D.(Two sittings) P.U.C [Hr.Secondary]without S.S.L C./Matric; P.U C,,B.A. B.Com. Madras Centre; M.A. any subject Rs.2 by Postal Orders. Usha Evening College, Tambaram, Madras- 600045.

కావలెను

వెంటనే ఒక స్టెనోగ్రాఫరు కావలెను. వేతనం 1.5.1974 నాటికి అభ్యర్థులవయసు 27 సం. లకు లోపుగా వుండి, షార్ట్‌హైటింగ్ హయ్యర్ గ్రేడు, షార్ట్‌హాండ్ లోయర్ గ్రేడు పరీక్షలు వుత్తీర్ణులై యుండవలెను. అనుభవం గల గ్రాడ్యుయేట్లకు, చురుకైన వారికి ప్రాధాన్యత యివ్వబడును. అర్హతలు, అనుభవము, కోరుతున్న వేతనము వగైరా వివరములతో దరఖాస్తులను విజయవాడ కోయ రేటివ్ సెంట్రల్ స్టోర్స్‌లిమిటెడ్, విజయవాడ వారికి 30.5.1974 తేదీలోగా పంపవలెను.

ప్రింటింగ్ మిషినరీ

పరమైన ధరలో వెంటనే అమ్మడానికి తీసికొనుటకు మిషినరీ తక్కువగా వాడబడినట్టియు ప్రఖ్యాతి గల కంపెనీలో తయారైనట్టియు సింగిల్ కలర్ లేక డబుల్ కలర్ ఆఫ్‌సెట్ ప్రింటింగు— క్వాడ్ డెమ్మీసైజు — మిషను కావలెను. వివరములకు బాక్సు నెం. 1474, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు—600001 వ్రాయగోరడమైనది.

ది రాయలసీమ మిల్సు లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు & ఫ్యాక్టరీ
రాయనగర్, ఆదోని (పి. ఒ.)
(కర్నూలుజిల్లా)

నోటీసు

ది రాయలసీమ మిల్సు లిమిటెడ్ వారి యొక్క అసాధారణ సర్వసభ్య సమావేశము ఒకటి, రాయనగర్, ఆదోని పి.ఒ., కర్నూలు జిల్లాయందు సదరు కంపెనీకగల రిజిస్టర్డు ఆఫీసునందు 1974 జూన్ 29వ తేదీ శనివారం నాడుఉదయము 11 గంటలకు (ఎస్.టి.) పై పర్యసభ్యసమావేశము విషయమై (పై సభ్యునికి ఒక్కొక్కరికి విడివిడిగా పంపబడిన నోటీసు నందు వివరించబడిన వ్యాపార వివరములు చర్చించి తీర్మానించుటకుగాను, సమావేశము కావలసి యీ ప్రకటన ద్వారా నోటీసు యివ్వడమైనది.

కంపెనీ వారి మార్పుదల పత్రకములు మరియు కంపెనీ సభ్యుల రిజిస్టరు తేది 22—6—1974 నుండి 6—7—1974 వరకు (రెండు దినములు కలిసి మూసివుంచి పడగలవు. బోర్డువారి ఉత్తర్వులతో

ఫార్ ది రాయలసీమ మిల్సు లిమిటెడ్
రాయనగర్, ఆదోని ఎం. సోమప్ప,
(కర్నూలుజిల్లా) మేనేజింగ్ డైరెక్టర్.
తేది 14 మే 1974.

గమనిక:— ఈ సమావేశమునకు హాజరై ఓటు చేయుటకు హక్కుగల ప్రతిసభ్యుడు తనకు మారుగా ఒక ప్రాక్సీని నియమించు నిటు అధికారము గలిగియున్నాడు. ఇట్టి ప్రాక్సీ కంపెనీ సభ్యుడుగా వుండనక్కరలేదు.

ది రాయలసీమ మిల్సు లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు & ఫ్యాక్టరీ
రాయనగర్, ఆదోని (పి. ఒ.)
(కర్నూలుజిల్లా)

నోటీసు

ది రాయలసీమ మిల్సు లిమిటెడ్ వారి యొక్క ఇరువది యెనిమిదవ వార్షిక సర్వసభ్య సమావేశము రాయనగర్, ఆదోని (పి. ఒ.) కర్నూలు జిల్లా నందుగల కంపెనీ రిజిస్టర్డు ఆఫీసునందు 1974 జూన్ 29వతేది శనివారం నాడుఉదయము 11 గంటలకు (ఎస్.టి.) పై పర్యసభ్యసమావేశము విషయమై (పై సభ్యునికి ఒక్కొక్కరికి విడివిడిగా పంపబడిన నోటీసు నందు వివరించబడిన వ్యాపార వివరములు చర్చించి తీర్మానించుటకుగాను, సమావేశము కావలసి యీ ప్రకటన ద్వారా నోటీసు యివ్వడమైనది.

బోర్డు వారి ఉత్తర్వులతో

ఫార్ ది రాయలసీమ మిల్సు లిమిటెడ్
రాయనగర్, ఆదోని ఎం. సోమప్ప,
(కర్నూలుజిల్లా) మేనేజింగ్ డైరెక్టర్.
తేది 14 మే 1974.

గమనిక:— ఈ సమావేశమునకు హాజరై ఓటు చేయుటకు హక్కుగల ప్రతిసభ్యుడు తనకు మారుగా ఒక ప్రాక్సీని నియమించు నిటు అధికారము గలిగియున్నాడు. ఇట్టి ప్రాక్సీ కంపెనీ సభ్యుడుగా వుండనక్కరలేదు.

డయాబెటిస్3

గత రెండు వారాలలో డయాబెటిస్ రావటానికి కారణాలు, రోగ లక్షణాలు మొదలగు వాటి గురించి తెలుసుకొన్నాము.

రోగనివారణ :

డయాబెటిస్‌ని నివారించటానికి మూడు ముఖ్యమార్గములను అవలంబించవచ్చును.

1. ఆహారం.
2. ఆహారం. నోటిద్వారా ఇచ్చే యాంటీ డయాబెటిక్ మాత్రలు.
3. ఆహారం ఇన్సులిన్.

ఆహారం :

ప్రతిరోగికి ఆహారం క్రమపద్ధతిలో నిర్ణయించటం అవసరం. రోగియొక్క ఇష్టాయిష్టాలను దృష్టిలో పుంచుకొని, ఆహారం నిర్ణయించాలి. భారిగా వుండి—మధ్యవయస్సులో వున్న వారికి— రోజుకి 1000 నుంచి 1600 కాలరీలు, పెద్దవయస్సు వారికి 1600 నుంచి 2000 కాలరీల వరకు, పిల్ల వయస్కులకు 2000 నుంచి 3000 కాలరీలు ప్రతిరోజు వచ్చేటట్లుగా ఆహారం నిర్ణయించాలి. ఈ కాలరీలు పిండిపదార్థాలవల్ల 50 శాతం, ప్రోటీనులవల్ల 12 శాతం, క్రొవ్వువల్ల 38 శాతం వచ్చేటట్లుగా చూడటం అవసరం.

అంటే రోజులో పిండిపదార్థములు 100 గ్రాములు, ప్రోటీనులు 80 గ్రాములు, కొవ్వు 60 గ్రాములు తీసుకుంటే ఈ కాలరీలు పైన చెప్పిన పరిమాణంలో అందుతాయి.

మనలో చాలామందికి, బియ్యం వాడకూడదని— గోధుమే వాడాలని ఒక నమ్మకం వున్నది. నిజానికి— గోధుమ రెండూ ఒకే జాతికి చెందినవి. మనం ఎక్కువగా బియ్యం వాడుతామనుకొంటే, గోధుమలు వాడమంటే, అన్నం తిన్నంతకాలం దీనిని తినలేరని— గోధుమలు వాడమని చెప్పటం జరుగుతుంది. అంతేగాని గోధుమలలో డయాబెటిస్‌ను తగ్గించే గుణంలేదు.

ఎలా

విజయనగరం మునిసిపాలిటీపై న్యాయ శాఖ సిబ్బంది దావా

విజయనగరం, మే 19: పురపాలకసంఘం వారు విధించిన వృత్తిపన్నుకు సంబంధించి న్యాయశాఖ సిబ్బంది నేడు ఢిల్లీలో విజయనగరం జిల్లా మునిసిపాలిటీల చట్టం సెక్షన్ 96 1 ఎ తమ విషయంలో వర్తించదని తాము ఉద్యోగం చేస్తున్నామేగాని వృత్తి నిర్వహించడం లేదని దరఖాస్తులో వారు పేర్కొన్నారు.

శ్రీ కె.వి.కృష్ణారావు శ్రీనయ్యర్ అండ్ కో ఈ కేసు వాదిస్తున్నారు. స్వ.వి.

గనుల పరిశ్రమలలో అణుశక్తి వినియోగం

న్యూఢిల్లీ, మే 19: భనిజసంపద అపారంగా వున్న ప్రాంతాలలో భటగర్భ అణుశక్తి ప్రేలుళ్లు జరుపడం ద్వారా గనుల పరిశ్రమలో విప్లవాత్మకమైన మార్పులు రావచ్చు నని పరిశీలకులు భావిస్తున్నారు.

భనిజసంపదను సాంప్రదాయ పద్ధతులు ద్వారా వెలికి తీయడానికి దీర్ఘకాలం పడుతున్నది. భారత్‌లో రాగి గనులున్న ప్రాంతంలో భూగర్భ ప్రేలుళ్లు జరుపవచ్చును.

అణుశక్తి ప్రేలుడు వల్ల రేడియోధార్మిక భూళి వ్యాపిస్తుందని ఇది సమసిపోయిన తర్వాత కార్మికులు గనులలో కి వెళ్లి త్రవ్వకం ప్రారంభించవచ్చునని పేర్కొనబడింది.

గనుల పరిశ్రమలలో ఇంతవరకు రష్యా, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు అణుశక్తి ప్రేలుళ్లను చేపట్టలేదు.

—:—

గుంటూరు జిల్లాలో ఎరువుల సరఫరా

గుంటూరు, మే 19 : 13వ తేదినుంచి గుంటూరుజిల్లాలో 6200 మెట్రిక్ టన్నుల ఎరువులు వివిధ గ్రామాలలో పంపిణీ చేయడం జరుగుతోందని, 24వ తేదీ నాటికి ఈ కార్యక్రమం పూర్తికాగలదని గుంటూరుజిల్లా కలెక్టర్ శ్రీ చంద్రయ్య నేడు స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ చెప్పారు.

ప్రభుత్వ పర్మిట్లపై 60 శాతం వి క యానికి పర్తుకులు అంగీకరించడం వల్ల యిది సాధ్యపడింది అయిన అన్నారు.

రెండు నెలల కాలంలో నిర్ణీత కార్యక్రమం ప్రకారం ప్రభుత్వము భూమిలేని పేదలకు 8 వేల ఎకరాలు పంపిణీ చేయగలదని కూడా కలెక్టరు చెప్పడించారు.

పాత్రికేయుల కాలనీ ఏర్పాటులో సహకరించగలనని అయిన హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ బి. సామయాజులు స్వాగతము పలికారు. శ్రీ జె. పాండురంగారావు వందన సమర్పణ చేశారు. స్వ.వి.

—:—

గుంటూరు జిల్లాలో భూమిశిస్తు వసూళ్లు

గుంటూరు, మే 19 : గుంటూరుజిల్లాలో అయిదు కోట్ల రూపాయలకు పైగా భూమి శిస్తు వసూలు అయినని, కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య నేడు పత్రికావిలేఖరులకు తెలియజేశారు. ఈ సందర్భంలో తన సిబ్బందిని ఆయన అభినందించారు.

రాష్ట్రపతి శ్రీ గిరి నుంచి జాతీయ అవార్డును స్వీకరిస్తున్న బంటరు మున్సిపల్ ప్రాథమికోపాధ్యాయుడు శ్రీ బలారు విశ్వేశ్వరరావు.

మత్స్య పరిశ్రమకు బ్యాంకుల సహాయం: గుంటూరు జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి

గుంటూరు, మే 19 : గుంటూరులో జిల్లాలో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి బ్యాంకులు విరివిగా సహాయం చేయాలని, జిల్లా కలెక్టర్ శ్రీ కె. చంద్రయ్య ఇటీవల గుంటూరు జిల్లాలోని బ్యాంకుల అధికారుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ విజ్ఞప్తి చేశారు. బ్యాంకులు యిచ్చిన ఋణాలను రైతులమంచి వసూలు చేయడానికి తమ గ్రామాధికారులు బ్యాంకుల వారికి తోడ్పడ గలరని ఆయన హామీలు యిచ్చారు.

ఆంధ్ర బ్యాంకు రీజనల్ మేనేజర్ శ్రీ సి. రాధాకృష్ణమూర్తి స్వాగతం చెప్పారు. రిజర్వు బ్యాంకు ప్రతినిధి శ్రీ కె. కృష్ణస్వామి స్వయం ఉపాధి పథకాలకు పెనుకుడినవర్గాల ఆర్థిక సహాయ పథకాలకు సహకార పథకాలకు బ్యాంకులు ఎక్కువగా సహాయం చేస్తాయని చెప్పారు.

ఋణాల మంజూరులో బ్యాంకుల కృషిని సమన్వయం చేయాలని నిర్ణయించారు. ఇండియన్ బ్యాంకు ఏజెంటు శ్రీ ఆర్. పార్థసారథి వందన సమర్పణ చేశారు. స్వ.వి.

పార్టీ ఆదేశాన్ని ధిక్కరించ జాలను: గఫూర్ ప్రకటన

పాట్నా, మే 19 : తాను స్వతంత్ర వ్యక్తిగా ఉండాలని వాంఛిస్తున్నానని, కాని తాను స్వతంత్రుడను కానని బీహార్ ముఖ్య మంత్రి శ్రీ అబ్దుల్‌గఫూర్ నేడు ఢిల్లీ నుంచి తిరిగివచ్చిన తర్వాత అన్నారు.

"ప్రధానమంత్రిగానీ, పార్టీని కాని నేను ధిక్కరించలేను. నేను ఇదివరలో కొనసాగాలని ప్రధానమంత్రి, కాంగ్రెసు అధ్యక్షుడు నన్ను ఆదేశించారు. నా మిత్రులు కాంగ్రెస్ అధినేతృత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయగోరితే, వారిని నేను ఆపలేను" అని గఫూర్ అన్నారు.

మీరు పైదొలగేందుకు ఒత్తిడి చేయడానికి వీలుగా కొందరు మంత్రులు రాజీనామా చేయాలని సంకల్పిస్తున్న విషయం మీకు తెలుసా అని ప్రశ్నించగా, రాజీనామా చేస్తున్నట్లు ఏ మంత్రి ఇంతవరకు తనతో చెప్పలేదని గఫూర్ సమాధానమిచ్చారు.

అధిష్టానవర్గం సూచనపై కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశం వాయిదావేయడం జరిగిందని అయిన చెప్పారు. నా మిత్రులు ఇంకా పార్టీ సమావేశం జరపాలనే కోరుతున్న పక్షంలో, వారి యత్నం కొనసాగించమనే తాను చెబుతానని ఆయన అన్నారు.

తాను పైదొలగాలన్న ప్రతిపాదనపై ఢిల్లీలో కాంగ్రెస్ నాయకుల వైఖరిని గురించి శ్రీ గఫూర్ ప్రస్తావిస్తూ, "నా పార్టీ సభ్యుల ప్రవర్తన పట్ల ఢిల్లీలో దిగ్భ్రాంతి తెలుపని కాంగ్రెసు నాయకులు లేరని" అన్నారు.

తాను కేంద్ర మంత్రులు దేవకాంత్ బరువా ఉమాశంకర్ దీక్షిత్, ఎల్. ఎన్. మిశ్రా, ఎ. బి. ఎ. సి. ప్రధాన కార్యదర్శి శ్రీమతి ఎం. పుష్పరాజ్‌లను కలుసుకున్నానని, వారంతా తమను కొనసాగమనే కోరారని ఆయన చెప్పారు.

అల్లూరులో కిరసిన్ వ్యాపారి అరెస్టు

నెల్లూరు, మే 18: అల్లూరు గ్రామంలో మొన్న లీటరు రు. 1.20 పైసల చొప్పున అయిదు లీటర్ల కిరోసిన్ అమ్మిన కోట రంగనాయకులు అనే వ్యాపారిని, దొంగ రవాణా నిరోధక శాఖ నెల్లూరు డి. ఎస్. పి. శ్రీ బి.ఎల్. ఆచార్య తమ సిబ్బంది, కావూరు పోలీసు ఇన్‌స్పెక్టరు సహాయముతో అరెస్ట్ చేశారు.

వ్యాపారి వద్ద నుండి 42 డబ్బాలు, అనగా 8400 లీటర్ల కిరసనాయిలు స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేయడం జరిగింది.

కిరసిన్ నిర్ణీతధర రు. 1.11 పైసలు మాత్రమే.

అదే రోజున రాజాపాలెం నుండి ప్రకాశం జిల్లాకు పోతుండిన ఒక లారీని అల్లూరువద్ద అటకాయించి, అందులో దొంగతనంగా రవాణా అవుతున్న 100 బస్తాల వడ్లను, లారీని శ్రీ ఆచార్య స్వాధీనం చేసుకున్నారు. లారీ డ్రయివరు కె. అప్పారావును, సరుకు స్వంతదారు, పెద్ద కొత్తపల్లి వాస్తవ్యుడు అయిన స్వర్ణ సుందరరావుడ్యును అరెస్ట్ చేసి,వారిపై కేసు నమోదు చేశారు.

ఇక్కపల్లి గ్రామంలో కాకర్ల సుబ్రహ్మణ్యం తాలూకు కిరాణా దుకాణంపై దాడి జరిపి, లైసెన్సు లేకుండా దుకాణదారు అమ్ముతున్న 8 బస్తాల బియ్యాన్ని శ్రీ ఆచార్య స్వాధీనం చేసుకున్నారు. దుకాణదారును అరెస్ట్ చేశారు. లైసెన్సు లేకుండా బియ్యం అమ్ముతున్నందుకు స్టాకు — ధరలను ప్రదర్శించనందుకు దుకాణదారుపై కేసు పెట్టారు.

పై మూడు కేసుల గురించి దర్యాప్తు జరుగుతోంది. పట్టుకున్న సరుకులను నెల్లూరు డి.ఆర్.ఓ.కు పంపడం జరుగుతున్నది. స్వ.వి.

గోదావరి జలాలలో తెలంగాణా ప్రాంతం వాటా —కర్షక సమితి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 19 : గోదావరి నదీ జలాల పంపిణీలో మిగులుడిన తెలంగాణా ప్రాంతానికి బాగా న్యాయం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గోదావరిజలాల ట్రిబ్యునల్‌కు గట్టిగా విన్నవించాలని పలువురు ప్రముఖులు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణా ప్రాంతీయ కర్షక సమితి ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో తెలంగాణా ప్రాంతీయాభివృద్ధికి కృష్ణా గోదావరి జలాల అధిక వినియోగం అన్న అంశంపై నిర్వహించిన సదస్సులో పాల్గొంటూ ఇతర ప్రాంతాలపై ద్వేషంతో అనడంలేదు గాని, తెలంగాణా ప్రాంతం మాత్రం వ్యవసాయంగా చాల వెనుకబడినదని వారు అన్నారు.

సదస్సును ప్రారంభించిన మాజీ మంత్రి శ్రీ ముందుముల నరసింగరావు కృష్ణా నదీ జలాల వినియోగం విషయంలో ట్రిబ్యునల్ యిచ్చిన తీర్పు తెలంగాణాకు న్యాయం చేకూర్చజాలదన్నారు. అయితే ఆ తీర్పు వచ్చేసందికడా, యిప్పుడు చేసేది ఏమీలేదు. కనీసం గోదావరి నదీజలాల పంపిణీ విషయంలో నయినా మనం తెలంగాణాను గురించి గట్టిగా వాదన చేయాలి, ఇదజనీరులు యిందుగురించి కృష్ణంగా తయారుకావాలి అని ఆయన కోరారు.

కృష్ణా, గోదావరి నదీ జలాల వల్ల తెలంగాణాకు తగిన ప్రయోజనం కలుగడానికి ఆంధ్ర ప్రాంతం పెద్దలు మరింత హృదయ వైశాల్యం కనపరచాలని ఆయన అర్థించారు. నేను ప్రత్యేక రాష్ట్ర వాదిని కాను. సమయం వ్యతికే మొదటి నుంచి కట్టుబడి ఉన్నాను. అన్ని ప్రాంతాలకు న్యాయం జరుగాలి. మన మంతా ఒక కుటుంబం. కలసి మెలసి ఒకరి కష్టసుఖాలను మరొకరు తెలుసుకుంటూ సహాయపడుతూ జీవించాల్సిందే నా ప్రగాఢ వాంఛ అని శ్రీ నరసింగరావు అన్నారు.

ఇటీవల రాష్ట్ర నిర్వహణకు అధ్యక్షులైన నవీన నిరూపణ చేసిన శ్రీ కె. వి. శ్రీనివాసరావు పోచంపాడు ప్రాజెక్టుకు మరింత పెద్ద ప్రాజెక్టుగా అమలు చేయడాన్ని గోదావరి జలాల ట్రిబ్యునల్ ఎక్కువ నీరు కేటాయించేట్లుగా రాష్ట్రప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఉత్తరపు కాలువ మంజూరయిన దక్షిణపు కాలువ హన్మకొండ వరకు పెరిగే అవకాశం యివ్వాలన్నారు.

కృష్ణానదిపై జూరాల ప్రాజెక్టు నిర్మించాలని, నాగార్జున సాగర్ ఎడమ కాలువ పోచంపాడు ప్రాజెక్టు, కాలువ నిర్మాణం శీఘ్రంగా సాగాలన్నారు. దిగువ మానేరు ప్రాజెక్టు వెంటనే చేపట్టాలి. ఇప్పటికల్లి దగ్గర గోదావరి నీరు బయటకు పోకుండే ఏర్పాటు చేయాలి.

ప్రాణహితనదిపై అదిలాబాద్‌లో పెద్దవాగు పైన ప్రాజెక్టులకోసం పరిశీలన జరగాలని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్ నుంచి 76 వ మైలు వరకే గాక కట్టిలేరువరకు ఎత్తిపోతల పథకాలు చేపట్టాలని కూడా ఆయన సలహాయిచ్చారు.

కృష్ణా, గోదావరి జలాలవల్ల తెలంగాణాకు ఏ విధంగా ప్రయోజనం సమకూరేది మాజీ చీఫ్ ఇంజనీరు శ్రీ బి. ఎన్. రెడ్డి వివరించారు. ఈ విషయంలో యింజనీరులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రముఖ తెలంగాణా నాయకులు శ్రీ ఉమ్మెత్తల కేశవరావు కోరారు.

కర కమిటి అధ్యక్షులు శ్రీ వి. భాస్కర రావు అధ్యక్షత వహించారు. శ్రీ కె. లక్ష్మీనారాయణ స్వాగతం పలికారు. శ్రీ ఎస్. పన్నారెడ్డి సమితి లక్ష్యాలు వివరించారు.

—:—

బండారువానిపేట చేపలు కేంద్రం

శ్రీకాకుళం, మే 19 : కళింగపట్నం మేజర్ పంచాయతీలో భండారు వానిపేట చేపలపట్టే కేంద్రాన్ని ఆహార, వ్యవసాయ నిపుణులబృందం సందర్శించారు.

మరుదడలకోసం జెట్టీ నిర్మించడానికి వీలుంటుందేమో పరిశీలించారు. జాలరులు ఉపయోగించే పరికరాలను చూచారు.

కలెక్టరు శ్రీ టి. మునివెంకటప్ప, మత్స్య శాఖ డైరెక్టరు శ్రీ టి. పద్మనాభన్, జాయింటు డైరెక్టరు శ్రీ ఎస్. నాగరాజరావు, ఎస్. ఎస్. డి. ఎ. ప్రాజెక్టు అధికారి శ్రీ కె. ఎస్. శర్మ నిపుణుల బృందం వెంట ఉన్నారు.

లయన్స్‌క్లబ్ సభ్యులకు మంత్రి శ్రీ రామమూర్తి విజ్ఞప్తి

గుంటూరు, మే 19 : సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఇటీవల గుంటూరు ఉత్తర ప్రాంతం లయన్స్ క్లబ్ సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ వెనుకబడిన, నిరక్షరాస్యులయినవారి కోసం కృషి చేయాలని ఉద్బోధించారు. బ్లాక్ మార్కెటింగ్‌ను, కల్తీని నిరోధించాలని, వ్యక్తి సంపాదికి నీతి చేస్తున్నాడు అన్నదే ఈనాటి ప్రశ్న అని ఆయన అన్నారు.

వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీ ఎస్. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

శ్రీమతి వేదవతి ప్రభాకరరావు సంగీత జచ్చేరీ చేశారు. స్వ.వి.

గుంటూరు చలమయ్య పతు ధర్మకర్తలు

గుంటూరు, మే19 : గుంటూరు ప్రిన్సిపల్ సబార్డినేట్ జడ్జి ఈ క్రింది అయిదుగురిని గుంటూరు చలమయ్య సత్రవనకు ధర్మకర్తలుగా నియమించారని కార్యనిర్వాహక ధర్మకర్త తెలియజేస్తున్నారు. శ్రీ సంకా పూర్ణచంద్రరావు శ్రీ కొత్త మానె వెంకట సుబ్బారావు, శ్రీ సనుమర్తి నారయ్య శ్రీ వి. ఎస్. ఆర్. కుమార్, శ్రీ గుంటూరు మల్లికార్జున రావు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ నోటిఫికేషన్

ఈ యూనివర్శిటీకి చెందిన యీ క్రింద వివరింపబడిన 1974 మే / జూన్ పరీక్షలు లోగడ ప్రకటింపబడిన తేదీలలో గాక, ప్రస్తుతము ఆయా పరీక్షలకు యెదురుగా గుర్తింపబడిన తేదీలలో జరుపబడునని యీ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

వ. నెంబరు	పరీక్ష యొక్క పేరు	ప్రారంభింపబడు తేది
1.	మెట్రిక్యులేషన్, ప్రీ-యూనివర్శిటీ, మరియు ఓరియంటల్ టైటిల్సు (ఎంట్రెన్సు పరీక్షతో సహా) బి.మ్యూస్ డిగ్రీ మరియు మ్యూజిక్ టైటిల్సు.	10 జూన్ 1974
2.	పార్టు I — మొదటి ఏడాది బి.ఏ., బి.ఎస్‌సి., బి.కామ్., మరియు బి.కామ్., (రిసైజుడ్ రెగ్యులేషన్సు) మరియు పార్టు I — రీ అర్రేంజుడ్ మూడు యేండ్ల బి.ఏ., బి.ఎస్‌సి., మరియు బి.కామ్., బి.ఎస్‌సి. (స్పెషల్) హోమ్స్ సైన్సు మరియు బి.ఏ., సంస్కృత శాస్త్రముల డిగ్రీ పరీక్షలు.	10 జూన్ 1974
3.	పార్టు I—, రెండవ ఏడాది బి.ఏ.,బి.ఎస్‌సి., మరియు బి.కామ్., (రిసైజుడ్ రెగ్యులేషన్స్) డిగ్రీ పరీక్షలు.	12 జూన్ 1974
4.	పార్టు II — రీ అర్రేంజుడ్ మూడు యేండ్ల బి.ఏ., బి.ఎస్‌సి., మరియు బి.కామ్., బి.ఎస్‌సి., (స్పెషల్) హోమ్‌సైన్సు మరియు బి.ఏ., సంస్కృత శాస్త్రముల డిగ్రీ పరీక్షలు.	21 జూన్ 1974
5.	పార్టు II — మూడు యేండ్ల బి.ఏ., బి.ఎస్‌సి., మరియు బి.కామ్., (రిసైజుడ్ రెగ్యులేషన్సు) డిగ్రీ పరీక్షలు.	24 జూన్ 1974
6.	పార్టు II—రెండవ ఏడాది బి.ఏ., బి.ఎస్‌సి., మరియు బి.కామ్ (రిసైజుడ్ రెగ్యులేషన్సు) డిగ్రీ పరీక్షలు.	28 జూన్ 1974
7.	పార్టు II—మొదటిఏడాది బి.ఏ., బి.ఎస్‌సి., మరియు బి.కామ్ (రిసైజుడ్ రెగ్యులేషన్సు) డిగ్రీ పరీక్షలు.	1 జూలై 1974

పై పరీక్షలన్నింటికి సంబంధించిన హాలు టిక్కెట్లు, స్టైపెండ్—చేబిల్సు, మరియు అభ్యర్థులకు సలహాలు గల కాపీలు, ఆ పరీక్ష కేంద్రములకు చెందిన చీఫ్ సూపరింటెండెంట్లకు పంపబడును. అభ్యర్థులందరు ఆయా పరీక్షలు ప్రారంభింపబడుటకు మూడు దినములు ముందుగా తమతమ హాల్ టిక్కెట్లు తీసికొనవలెను.

(అర్డరుతో)

యూనివర్శిటీ ఆఫీసు, తిరుపతి, తేది 16 మే 1974. — (సం) ఎం. శే. రామకృష్ణన్, రిజిస్ట్రారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(పంచాయతీల శాఖ, రహదార్లు, భవనముల శాఖ)

చిట్ టెండరు నోటీసు నం. 3/74. Dt. – 5—74

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు అంప్పదీ కాంట్రాక్టు పద్ధతులపై శ్రీ సూపరింటెండింగు ఇంజనీయరు, రహదార్లు, భవనముల శాఖ, స్టేటు రోడ్సు సర్కిలు, విశాఖపట్నం—13 వారిచే సీలుచేసిన టెండరు నమోదు చేయబడిన మొదటి, రెండవ, మూడవ తరగతి కంట్రాక్టర్ల నుండి, మరియు కంపెనీలనుండి కోరబడుచున్నవి. టెండరు. తేది 13—6—1974 సాయంత్రము గం. 3—00 వరకు తీసుకొనబడును. అదే రోజున గం. 3—30 ని.లకు టెండర్లు తెరువబడును.

వరుస నం.	పని పేరు	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
		రు.	రు.		రు. పై.	
1.	గరివిడి — గజపతి రోడ్డును అభివృద్ధి చేయుట సబ్‌వర్కు:— కి.మీ. 0.0 నుండి 16.00 వరకు రాళ్ల రోడ్డు వేయుట. (అయిదవ సిలువు)	3,660	2450	స్టేట్ హైవే ఇంజనీయరు, రోడ్డు — భవనములు, శ్రీకాకుళం.	51.50	12 మాసములు
2	బల్లిపేట—రామన్న గూడా రోడ్డు కి.మీ. 13.00 నుండి 19.00వరకు వాటర్ బవుండు మెకడమ్ రెన్యువల్ చేసి సీలు కోటులోపల తారు రోడ్డు వేయుట.	2,350	1900	ఉటో	51.50	12 మాసములు
3.	[illegible] — పెంటాపురం రోడ్డులో కి.మీ. ఒకటి మరియు 4.00 నుండి 12.00 కి.మీ. వరకు తారు రోడ్డు చేసి సీలుకోటు వేయుట.	3,150	2100	ఉటో	51.50	12 మాసములు
4	గోవిందపురం — పెంటాపురం రోడ్డులో కి.మీ. 13.00 నుండి 22.20 వరకు తారు రోడ్డు చేసి సీలుకోటు వేయుట.	3,030	2020	ఉటో	51.50	12 మాసములు

టెండరు పత్రాలు [illegible] పరిశీలించి శ్రీ సూపరింటెండింగ్ ఇంజనీయరు, రహదార్లు, భవనముల శాఖ, విశాఖపట్నం—13 వారిని సంప్రదించి వాటితోపాటు చేయబడిన ప్రత్యేకించబడిన నిబంధనలు [illegible] అడిగి రెమిటెన్సు పత్రము పైన పేర్కొనబడిన స్టేట్ కాంట్రాక్టర్ ఇంజనీయరు వారి [illegible] నమోదు చేయబడిన కంట్రాక్టరు ధృవపత్రము నకలు [illegible] తేది 5—6—1974 సాయంత్రము 5 గం.లలోపల చేరునట్లు పంపవలెను. టెండరు పత్రములు తేది 10—6—74 న శ్రీ సూపరింటెండింగ్ ఇంజనీయరు, రహదార్లు, భవనములశాఖ, విశాఖపట్నం—13 వారినుండి పొందవచ్చును. శ్రీ సూపరింటెండింగ్ ఇంజనీయరువారి కారణములేకుండా ఎటువంటి విధమైనా నిరాకరించ నవసరము లేకయే తమ యిష్టమును [illegible] టెండర్లన్నీ తిరస్కరించుటకు అధికారమును పొందియున్నారు.

ఎర్రపెన్నుతోనింపబడిన [illegible] టెండరు పత్రములలోని [illegible] వాడుకచేయబడును.

(సం) యస్. హనుమంతరావు,
సూపరింటెండింగ్ ఇంజనీయరు,
రహదార్లు భవనముల శాఖ,
స్టేటు రోడ్సు సర్కిలు, విశాఖపట్నం—13.

చలనచిత్ర నిర్మాత డి. ఎల్. నారాయణ మృతి

మద్రాసు, మే 19 : ప్రముఖ చలనచిత్ర నిర్మాత శ్రీ డి. ఎల్. నారాయణ ఈ ఉదయం 6 గంటలకు మైలాపూరులోని సెయింట్ జాన్స్ ఆసుపత్రిలో చనిపోయారు. నాలుగు రోజుల క్రితం హృద్రోగంతో బాధపడుతూ చికిత్స కొనం ఆసుపత్రిలో చేరారు. ఆయన వయస్సు 60 సంవత్సరాలు. భార్య, ఒక కుమార్తె ఉన్నారు.

శ్రీ డి. ఎల్. శ్రీసాహసం, దేవదాసు, కన్యాశుల్కం, ఏకవీర, పెద్దలు మారాలి మొదలగు చిత్రాలు నిర్మించారు.

—:—

నగం జీతాలవార్త: మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఖండన

భోపాల్, మే 19: మధ్యప్రదేశ్‌లో ఆర్థికంగా క్లిష్ట పరిస్థితి ఏర్పడినందున రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ఈ నెలకు సగం జీతమే చెల్లించాలని, టి. ఎ. చెల్లించరాదని ఉత్తర్వులు జారీ అయినట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు నిజం కాదని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

లండన్‌లో బాంబు పేలుడు

లండన్, మే 19 : లండన్‌లోని హీత్రో విమానాశ్రయం వద్ద కార్లు నిలిచే చోట నేడు ఉదయం ఒక బాంబు పేలింది. దీనివల్ల విశేష నష్టం వాటిల్లిందని విమానాశ్రయం అధికారి చెప్పారు.

దక్షిణ మధ్య రైల్వే

Tender Notice No. 3/74 of 9-5-1974
(This cancels Tender Notice No. 2/74 of 10-4-74)

ఈ క్రింద వివరించిన పనికి సీలువేసిన పబ్లిక్ టెండర్లను డివిజనల్ ఇంజినీర్, డబ్లింగ్ కాజీపేటవారు 7—6—1974 సా. 3 గంటల వరకు కోరుతున్నారు.

పని పేరు	సుమారు విలువ	చెల్లించవలసిన డిపాజిట్టు: సెక్యూరిటీ డిపాజిట్టు.	ఎర్నెస్టు మని	మొత్తం
	రు.	రు.	రు.	రు.
రామగుండం సమీపంలో ఫెర్టిలైజర్‌కార్పొరేషన్‌ఆఫ్‌ఇండియా సైడింగ్ పొడవునాఆమోదించిన రకమునకు చెందిన 40ఎం.ఎం. (1½") సైజు మరియు 25 ఎం.ఎం (1") సైజు జాలగట్టి మన్నికైన రాతికంకరను సరఫరా చేసి, లాట్లు కట్టుట.	445000	2225	8900	11125

ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసు నుండి పొందిన నిర్ణీత ఫారములో దరకాస్తులు దాఖలుచేయవలెను.ఇందునిమిత్తముగా పొందుటకుగాను రు. 10 లు 6—6—74తేది సా. 5 గంటలలోగా దక్షిణ మధ్యరైల్వేకు చెందిన ఏ స్టేషనుమాస్టరుకుగాని లేక సీనియర్ క్యాషియర్, సికింద్రాబాద్ వారికిగాని చెల్లించిన రసీదును దాఖలు పర్చవలెను. రు. 12లు చెల్లించి పోస్టుద్వారా 3—6—1974 వరకు టెండరు ఫారములు పొందవచ్చును.

టెండర్లు 7—6—1974 సా. 3—30 గంటలకు ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసులో తెరువబడును.

డివిజనల్ ఇంజినీర్ - III,
డబ్లింగ్, కాజీపేట.

శత్రువు మూడుసార్లు దాడి జరిపినా మన ఉక్కు-కర్మాగారాలు, ఎఱువుల కర్మాగారాలు, విద్యుత్ కేంద్రాలు, చమురు శుద్ధి కర్మాగారాలు బాగ పనికొనసాగించాయి. మన దేశానికి స్వాయువులయిన ఈ కర్మాగారాలు ఇసుమంతయినా దెబ్బతినలేదు.

వాటిని మూడుసార్లు మనం రక్షించుకోగలిగాం— 1962, 1965, 1971లో— మన రైల్వే కార్మిక వీరులు అతి విపత్కర పరిస్థితుల్లో కూడా రైళ్ళ రాకపోకలు జరిగేట్లు చూశారు.

కీలకమయిన ఈ కర్మాగారాలకు ఈ సారు అంతర్గతంగా ఆపద ఏర్పడింది-అదిమన వల్లనే!

తప్పుదారి పట్టించబడిన రైల్వే సిబ్బందిలో కొందరు అనాలోచితంగా చేసే పనుల వలన, ప్రధానమయిన సప్లయిలు జరిపే ఈ కీలక కర్మాగారాలకు సరుకు సకాలంలో అందకపోవచ్చు.

ఉత్పత్తి దెబ్బతింటే కొఱతలు, సరుకు దొరకక పోవటం, అక్రమనిల్వలు, దొంగ వ్యాపారం ఎక్కువవుతాయి.

పెంచిన వేతనాల వలన కలిగే లాభాన్ని పెరిగే ధరలు చెల్లుపెడతాయి.

ఇది జరగకుండా చూద్దాం.

అంతర్గత తోడేళ్ళు

davp 74/74

కోనంపేట గ్రామస్తుల అభ్యర్థన

హైదరాబాద్, మే 19: ఆదిలాబాద్ జిల్లా చెన్నూరు తాలూకాలోని కోనంపేట గ్రామస్తులకు చిన్నరాగల్లలోని మీరు నివారణ భూమిని పోడుకు ఇప్పించవలసిందిగా శ్రీ డి. ఎం. రమ ప్రసాద్ వైద్య శాఖ మంత్రి శ్రీ కోదాటి రాజమల్లుకు విజ్ఞప్తి చేశారు.

కనంపేట గ్రామం ప్రక్కనగల నాగుకు అడ్డుగట్టి కట్టించామని, గ్రామానికి ఒక రక్షిత విద్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఏర్పాటు చేయమని కూడా ఆయన కోరారు.

రాజమండ్రి పురపాలక సంఘం పరిస్థితి

రాజమండ్రి, మే 19: రాజమండ్రి మునిసిపాలిటీ 1973—74 సంవత్సరపు నకు మూలధనంగా నున్నం దొడ్డంలో 98 శాతం నిధులు వసూలయినట్లుగా స్థానిక మునిసిపల్ అధికారులు ప్రకటించారు. ఇది గత ఒక్కటీ అభినందించవలసిన విషయం అయినప్పటికీ, మునిసిపల్ యంత్రాంగం సరిపడా సక్రమంగా లేనందున నున్నంలోని ముఖ్యులు కొందరు అసంతృప్తి నిరుద్యోగం వెంటనున్నట్లుగా కనబడుతుంది పట్టణంలో నిధులు పూర్తిగా వసూలయినా లేక సగంనా ఒకటే అదే భావం చాలా మందికి ఉన్నట్లుగా తోస్తోంది. పట్టణం లోని గత రోడ్డు వసూలదానికి కూడా నిలు లేకుండా ఉన్న పరిస్థితి, కొన్ని ప్రాంతాలకు మంచినీటికి కూడా సరిగా చేయలేని పరిస్థితి దానికి కారణంగా చెప్పుకుంటున్నారు.

ఇవి ఇలా ఉండగా, విద్యార్థులు పరీక్షలు సక్రమంగా సమయంలో ఇవ్వలేకపోవడం ప్రజల దగ్గర నుంచి వసూలు చేసిన గ్రంథాలయ సెస్సులు గ్రంథాలయానికు చెల్లించలేక పోవడము, ఉపాధ్యాయులు జీతాలకుంటి చదివిన వీరూ సంస్థకు చెల్లించక పోవడం లాంటి ఫిర్యాదులు తరచుగా ఎంతో కలవరపరిచి వినవస్తున్నాయి. ఇలాంటి సంఘటనలవలన పురపాలక శాఖ అంగీకరించక ఒక రకమయిన నాటకం అనిపిస్తుందని కూడా భావించబడుతోంది.

మిగతా పట్టణాలలాగ రాజమండ్రిని వృద్ధి చేసి, అందం చేకూర్చే కార్యక్రమాలు తలపెట్టాలని స్థానిక పురపాలక సంఘ అధికారులకు అసలు తట్టడం లేదంటూ ఇటీవల ఒక మాజీ మునిసిపల్ చైర్మన్ విచారం వెలిబుచ్చారు. స్వ.వి

తిరుమల బృహత్పథకం

తిరుమల, మే 19: యాత్రికుల అవసరాలు క్షణక్షణం పెరుగుతున్నందున తిరుమల అభివృద్ధికి బృహత్ప్రణాళిక రూపొందిస్తారు. ప్రణాళికను రూపొందించడానికి వాస్తు శాస్త్రవేత్త కె. వి. రావు వెంకట రామి మంత్రి పథకమును ఇంజనీరులను తీసుకురావడమే స్థానం వారు పనిలో అప్పగిస్తున్నారు.

నీటి సరఫరా, మురుగు, పారిశుద్ధ్యం, రవాణా సౌకర్యం నిర్వహణ మొదలయిన అంశం మీద కూలంకషంగా చర్చిస్తారు. సత్రం, భవనం నూతనంగా నిర్మించాలన్నా అంశాలు నిపుణులు అధ్యయనం చేసి తగిన తీర్మానాలు చేస్తారు.

కొండపైన ఉన్న ఆలయం ఇంజనీర్లు పరిస్థితి సమీక్షించి అయిదు లక్షల రూ. 40 లక్షల వ్యయంతో ప్రవేశపెట్టిన భవనం నిర్వాణ పనులు చూస్తారు. దర్శనంకోసం సమీపంలో దర్శనశాలలు మార్గాలు మరిన్ని కలిపి స్థానాలలో సౌకర్యం కల్పించబడతారు. పట్టణ సుందరీకరణ పనులు నిర్వాణం చేస్తారు. యాత్రికులకు రవాణాయన ఏమేరకు ఘట్టాలు పెరగడం ప్రదర్శనలు చూపిస్తారు. సౌకర్యాలు, లైబ్రరీ, వ్యాపారాలు, హరికథలు ఏర్పాటు చేస్తారు. స్వ.వి.

—:o:—

పారిస్, మే 19: ఇజ్రాయిల్ పోలిస్ దర్యాప్తు ప్రతినిధులు యూదులు కోసం గాలించే కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రాచ్యమంతా బహిష్కరించబడ్డారు.

రాజమండ్రిలో దొంగతనాలు

రాజమండ్రి, మే 19: రాజమండ్రి పట్టణంలో ఇటీవల దొంగతనాలు తరుచుగా జరుగుతున్నవి. సైకిళ్ళు, నెట్టిన చోట నుంచి కుర్చీ మీద తెలివేగా పలువారు మలు పోతున్నారు. ఇటీవల దాసవారు వేసిన ఒక ఇంటి నుండి ఆరుబయట ఉంచిన పద్రంలోనుంచి ఒంటి నిండున్న బంగారు ఆభరణాలు దొంగిలించబడ్డాయి. దీనికి తోడు పిడి రైడ్లు వెలగక పోవటంవల్ల దొంగతనాలకు వీలుకలి మరింత దోపిడీ చేస్తోంది.

జిల్లాలోను, సినిమా థియేటర్ల వద్ద బస్సు స్టాండు వద్ద, రైల్వే స్టేషను వద్ద హోటళ్ళ వద్ద ఇలా దొంగతనాలు అతి తరుచుగా జరుగుతున్నాయి. పట్టణ పోలీసు శాఖవారు దీని పర్యవసాలు వెంటనే తీసుకొన వలసిందిగా ప్రజలు కోరుతున్నారు. స్వ.వి

—:o:—

ఆకాశవాణి నాటకోత్సవాలు

విజయవాడ, మే 19: ఆకాశవాణి విజయవాడ కేంద్రం వారు నేటి నుంచి 26 వ తేదీవరకు నాటక ప్రదర్శనాలు జరుపుతున్నారు. రోజుకు ఒకటి చొప్పున ఏడునాటకాల ప్రసారం చేస్తున్నారు. విజయవాడ, హైదరాబాద్, కడప (ఆదివారంనాడు) విశాఖపట్నంకేంద్రాలనుంచి వీటిని నిలవచ్చును 20 వ తేదీ రాత్రి 9.30 గం. లకు దీక్షిత రచిత. కడప శ్రీ అల్లాపట్టణ శివశంకర స్వామి, 21వ తేదీ రాత్రి గం. 7.45 లకు చివరికి మిగిలేది(బుచ్చిబాబు నవలకు రేడియో అనుసరణ శ్రీ పద్మరాజు)22 వ తేదీ రాత్రి గం. 9.30 లకు పేదరాశిపెద్దమ్మ. కడప శ్రీ నోరిసరసింహశాస్త్రి. 23 వ తేదీ రాత్రి గం. 9.30 లకు హరిహరసుహృదేవ. కడప: సర్వేశంకరమంచి, 24 వ తేదీ రాత్రి గం. 9.30 లకు పంపు తక్కెడ మౌలిక పెరి ఎస్. రేడియో అనుసరణ శ్రీ దిండిమూరి భవనమూరావు) 26 వ తేదీ మధ్యాహ్నం గం. 3—5 లకు జయదేవ సరస్వతి సంగీత నాటకం. కడప. శ్రీ పినాప్రగడ శేషాచాలం.

—:o:—

జాలరులకు నూలు పంపిణీ

శ్రీకాకుళం, మే 19: శ్రీకాకుళంజిల్లా, కోస్తా తాలూకాలలోని 285 మంది జాలరులకు రు. 25 వేలు విలువగల దారం అందచేశారు. ఏలూరు పర్యటనలకు దానిని వినియోగిస్తారు. సంత్స్య శాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ ఎన్. ఎస్. ఎ. శ్రీశ్వరరాజు ఈ దారంను పంపిణీ చేశారు.

కాన్వెంట్ మోడల్ ఎడ్యుకేషన్
(CONVENT MODEL EDUCATION)

3—12 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు చక్కగా దుస్తులు చేయబడిన ఇంగ్లీషు మీడియం పాఠశాల. ఉన్నత స్థాయికి, క్రమశిక్షణకు ప్రత్యేకమైన పాఠశాల. ఇతర మీడియములలోకూడా బాలబాలికలు చేర్చుకొనబడి శిక్షణ ఇవ్వబడెదరు. కిండర్ గార్డన్‌నుండి V వ తరగతి వరకు క్లాసులు గలవు. VI వ స్టాండర్డ్‌నుండి సి.యు.సి. స్థాయివరకు ఎట్టి ఒడుదుడుకులులేక సక్రమంగా పదువుకొనుటకును ఏర్పాట్లు చేయబడినవి. హాస్టల్ & బస్ వసతులు గలవు. 6 నెలలవయస్సు నుంచి చిన్నపిల్లలకు "క్రిష్" (శిశుపోషణ విభాగం) గలదు. ప్రాస్పెక్టస్‌కు రు. 1 పంపుచూ దరఖాస్తు చేయవలెను.

భారత్ స్కూలు,
9, సెకండ్ మెయిన్ రోడ్, గాంధీ నగర్,
అడయాటు, మద్రాసు—600020. ఫోన్: 71986.



యాత్రాకేంద్రంగా తాళ్లపాక అభివృద్ధికి టి.టి.డి. పూనిక

తిరుపతి, మే 17: శ్రీ అన్నమాచార్యుల జన్మస్థలమైన తాళ్లపాకలో సముచితమైన విధంగా దేవాలయాన్ని కట్టించి, నవీకరించి ఆ గ్రామాన్ని ఒక యాత్రా కేంద్రంగా అభివృద్ధి పరచే బాధ్యతను తిరుపతి దేవస్థానం స్వీకరించిందని టి. టి. డి. ధర్మకర్తల సంఘాధ్యక్షుడు శ్రీ సి. అన్నారావు చెప్పారు.

అన్నమాచార్య స్మారక సంఘంవారు మొన్న తాళ్లపాకలో దేవాదాయశాఖమంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు అధ్యక్షతన జరిపిన సభలో, స్మారక సంఘం ఉపాధ్యక్షులుగా ప్రముఖులను స్వాగతం చెబుతూ, త్యాగరాజ జన్మస్థలమైన తిరువయ్యూరులో జరిగే ఉత్సవాలలో సమానంగా తాళ్లపాకలో ఉత్సవాలు జరుపబడుతాయని శ్రీ అన్నారావు చెప్పారు. తాళ్లపాకలో దేవాలయ నిర్మాణానికి రు. 4 లక్షలు ఖర్చవుతుందని, అంచనా వేయబడిందని, కళ్యాణమంటపము, సత్రము నిర్మాణానికి, చెన్నకేశవస్వామి, ఈశ్వర దేవాలయాల పునరుద్ధరణము ప్రతిపాదనలు వున్నాయని ఆయన వివరించారు.

విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు మాట్లాడుతూ, తిరుపతి దేవస్థానం వారు దేవాలయ నిర్మాణాన్ని అన్నమాచార్యుల 551వ జన్మదినోత్సవం నాటికి పూర్తి చేయాలన్నారు. నేటి సంవత్సరం జరిగే 550వ జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేక అంశాలు చేర్చి యువసంస్థలు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేయాలన్నారు. దేవాలయాల నిర్మాణానికిగాను 145 సెంట్ల భూమిని ఉదారంగా ఇచ్చిన 9 మంది స్థానిక పౌరులను మంత్రి సన్మానించారు. శ్రీ వేటూరి ఆనందమూర్తి, అన్నమాచార్యుల జీవితము, రచనల గురించి ప్రచురించిన పుస్తకమును విద్యామంత్రి విడుదల చేశారు.

దేవాదాయశాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు మాట్లాడుతూ, దేవాలయాల పునరుద్ధరణకు ప్రభుత్వం నుండి సర్వవిధాల సహాయం లభిస్తుందని హామీ ఇచ్చారు.

కడపజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఆర్. సూర్యనారాయణరెడ్డి తాళ్లపాకలో ఉన్నత పాఠశాలను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

అంతకుముందు అన్నమాచార్య స్మారక సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ పుష్పగిరి అతిథులను సదస్యులను పరిచయం చేశారు.

శ్రీ వేటూరి ఆనందమూర్తి, శ్రీ బి. చంద్రశేఖర నాయుడు ప్రసంగించారు. మద్రాసు నుండి వచ్చిన కళాకారులు సంగీత కచేరీ జరిపారు.

కడప జిల్లాకు చెందిన పలువురు రెవిన్యూ ఉద్యోగులు టి. టి. డి. ధర్మకర్తల సంఘం సభ్యులు ఈ సభలో పాల్గొన్నారు. (స్వ.ని.)

మీకు స్వాదము ప్రధానమైతే దాన్ని
పొందండి ప్లేయర్స్ నేవీ బ్లూ యందు



ఇ.టి.సి: రామకృష్ణ వారి సౌజన్యమే కథం
అత్యధిక వెల: 70 పైసలు 10
(స్థానిక పన్నులనుసారం)
NBC-1/R1/74 TEL

ఉతికిన ప్రతిసారి...
ప్రకాశవంతంగా, పరిశుభ్రంగా వుండేవి
బూన్‌తో ఉతికినవి మాత్రమే



'బూన్'పరిశుభ్రంచేసే బట్టల సబ్బునే ఎల్లపుడూ వాడతాను.
వ్యాపార వివరాలకు వ్రాయగోరడమైనది.
UNP
యూనియన్ హోమ్ ప్రోడక్ట్స్
మెంగుళూరు-3

పునః పెట్టుబడి పథకం
మే 31 లోపల చేరండి
* మీ లాభాంశాను కొత్త యూనిట్లలో మరల పెట్టుబడిగా పెట్టవచ్చు.
* ఏడాదిలో అతి తక్కువ ధరకు అదనపు యూనిట్లు.
* చక్రవడ్డీ రేటుతో మూలధనం పెరుగుదల.
* మీ అభిమతాను సారం ఈ పథకం నుండి విరమించుకోవచ్చు
ఫోల్డరు, నిర్ణీత దరఖాస్తు ఫారము అడిగి తీసుకోండి.
మీ చిరునామా మారినట్లయితే తెలియ జేయండి
మే 31 లోగా
* ఏవయినా మార్పులు, ప్రత్యేకంగా మీ చిరునామాలో మార్పులు సంభవించగోరితే, ట్రస్టుకు సంబంధించిన ఆఫీసుకు అప్పటికప్పుడే తెలియ జేయండి.... మే 31 లోగా
* అలా తెలియజేసినందువలన మీ యూనిట్ సర్టిఫికేటును, లాభాంశను లేదా ఇతర సలహాలను మీ సరయిన చిరునామాకు సకాలంలో పంపేవీలు కలుగుతుంది.
యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా
davp 74/55



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.